# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:45 హైదరాబాద్, బుధవారం, 30 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00


## శ్రీ చైతన్య పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి..

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జూలై 29:సూర్యా పేట శ్రీ చైతన్య పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్ మంగళవారం డిమాండ్ చేశారు. విద్యానగర్ లో శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జులై రెండో తారీఖున మండల ఎంఈఓ, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డీఈఓ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎంఈఓ పాఠశాల కు చెందిన పుస్తక దుకాణాన్ని సీజ్ చేశారు. ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంగళవారం పుస్తక దుకాణాన్ని సందర్శించగా ముందు వైపు ద్వారం నుంచి కాకుండా వెనుకవైపు డోర్ నుంచి యధావిధిగా పుస్తకాల ను విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేటి భారతం...

హైదరాబాద్ లో హైడ్రా అంటే
తొలుత ఏహ్యాభావం కలిగినా..
ఈ వర్షాకాలంలో హైడ్రా చేస్తున్న కృషి
అభినందనీయం అని చెప్పవచ్చు..
ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని
అహర్నిశలు కృషి చేస్తున్న
హైడ్రా ఖచ్చితంగా నగర ప్రజల హృదయాలను
దోచుకుంటోంది.. ఇందులో ఎలాంటి అనుమానం లేదు..
హైడ్రాతో పాటు, జీ హెచ్ ఎం సి,
డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు బృందాలు సంయుక్తంగా
పనుల్లో పాల్గొంటుండం ముదావహం..
ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే
క్లీన్ హైదరాబాద్ ను చూడగలుగుతాం..
నగరవాసులు ఇక్కట్లనుండి బయటపడగలుగుతారు..
హేట్స్ ఆఫ్ టు హైడ్రా రంగనాథ్..

– బోయినపల్లి రమణ..



# 'సిందూర్'ను ఆపాలని ఏ దేశ నేతా అడగలేదు

- ఉగ్రవాదంపై చర్యలు తీసుకోకుండా ఎవరూ అడ్డుపడలేదు
- ప్రపంచం యావత్తూ భారత్‌కు బాసటగా నిలిచింది
- సైనికులకు అండగా నిలవనిది కాంగ్రెస్ ఒక్కటే
- పార్లమెంటులో ప్రధాని మోదీ సుదీర్ఘ సమాధానం
- కీలక సమాచారాన్ని ప్రభుత్వమే పాక్‌కు ఇచ్చింది: రాహుల్
- ప్రభుత్వాన్ని నిలదీసిన ఖర్గే, ఇతర విపక్ష నేతలు
- రోజంతా వాడీవేడిగా చర్చ

12లో

# ఆదర్శ హైదరాబాద్ లక్ష్యంగా పనిచేయాలి

12లో






12లో

నల్గొండ, నాగార్జునసాగర్, పెద్దవూర, కట్టంగూరు- న్యూస్‌టుడే: కాంగ్రెస్ హయాంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగుజలాలు అందాయని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 587 అడుగులకు చేరుకోవడంతో.. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన డ్యాం గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. మొదట 13వ నంబరు క్రస్ట్ గేటును, ఆ తర్వాత 14, 12, 11, 15, 16 గేట్లను తెరిచారు. అనంతరం మంత్రులు విలేకరులతో మాట్లాడారు. 18 ఏళ్ల తర్వాత సాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడం అదృష్టంగా

# వైష్ణోయ్, ప్రెస్టీజ్ గ్రూపుల అక్రమాలను అరికట్టే నాధుడే లేడా..!

Prestige GROUP
Add Prestige to your life

- మర్రివోని కుంట నల్లవాగు కబ్జాకు గురైంది డిప్యూటీ సీ.ఎం భట్టి స్టేట్మెంట్..
- హనుమాన్ దేవాలయంలో ఆవేదనతో ప్రమాణం చేసిన మద్ది రాజశేఖర్ రెడ్డి
- వైష్ణోయ్ వెంచర్ వారు కబ్జా చేస్తున్నారని మాట్లాడితే మాజీ టిఆర్ఎస్ కార్పొరేటర్లు వేధింపులకు గురి చేస్తున్నారు..
- ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు ఇస్తే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం..



12లో

# మూసీ నది గర్భంలో ఆక్రమణల తొలగింపు

### 20 మీటర్లకు పైగా మట్టితో నింపిన కబ్జాదారులు
### కోర్టు ధిక్కరణ కేసులున్నా వెరవని వైనం
### వాహనాల పార్కింగ్‌తో వ్యాపార దందా..

హైదరాబాద్ (భారత శక్తి )జులై 29:

నగరం నడిబొడ్డున.. ఎంజీబీఎస్, హైకోర్టు ఒక వైపు.. మరో వైపు ఉస్మానియా ఆసుపత్రి.. ఇలా వేలాది మంది సంచరించే ప్రాంతంలో కబ్జాల పర్వం కొనసాగింది. మూసీ నది గర్భంలో... 20 నుంచి 25 మీటర్ల మేర మట్టిని నింపి రోడ్డుకు సమాంతరంగా చేసి ఆక్రమణలకు ఒడికట్టారు. ఆ ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ఉదయం 6 గంటలకు ప్రారంభించి... మధ్యాహ్నం 1 గంటకు పూర్తి చేసింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి 9.62 ఎకరాల భూమిని కాపాడింది. వాహనాల పార్కింగ్, పండ్లను నిలవ ఉంచేందుకు ఫ్రీజర్ల ఏర్పాటుతో పాటు నర్సరీ పేరిట నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారానికి హైడ్రా అడ్డుకట్ట వేసింది. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. మూసీ ఆక్రమణలపై ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా చర్యలు తీసుకుంది. షెడ్డులు వేసుకుని నివాసముంటున్న వారి విషయంలో ఇబ్బంది లేకుండా జాగ్రత్త పడింది.





కోర్టు ధిక్కరణ కేసులున్నా కొనసాగిన కబ్జాలు

తికారం సింగ్ 3.10 ఎకరాల మేర కబ్జా చేశారు. 1.30 ఎకరాల మేర పూనమ్ చాంద్ యాదవ్ ఆక్రమించారు. 5.22 ఎకరాల మేర జయకృష్ణ కబ్జా చేశారు. వీరిపై కోర్టు దిక్కరణ కేసులు కూడా ఉన్నాయి. ఈ కబ్జాలపై హైకోర్టు గతంలోనే కన్నెర్రజేసింది. వెంటనే ఆక్రమణలను తొలగించాలని కూడా రెవెన్యూ అధికారులను ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల మేరకు నాటి హైదరాబాద్ కలెక్టర్ వారిపై కేసులు కూడా పెట్టారు. ఇలా కోర్టు ధిక్కరణతో పాటు పోలీసు కేసులకు వెరవకుండా కబ్జాల పర్వం కొనసాగించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రధానంగా వాడారు. పండ్లను నిలువ చేసేందుకు ఫ్రీజర్లు కూడా ఏర్పాటు చేశారు. నర్సరీని కొంతమేర పెంచి వ్యాపార దందా కొనసాగిస్తున్నారు. అక్కడ కార్యాలయాల నిమిత్తం చిన్న షెడ్డులు కూడా నిర్మించారు. ఒక్కో వాహనానికి రోజుకు రూ. 300ల వరకూ వసూలు చేసి బస్సులు, లారీల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు.

12లో

# కొత్త కార్డులు ఏమో కాని ఉన్న కార్డులను రద్దు చేసిన గత బిఅర్ఎస్ ప్రభుత్వం...
# విమర్శలు చేసిన కప్పాటి పాండురంగా రెడ్డి..

హైదరాబాద్ జూలై 29 (భారతశక్తి):

మంగళవారం మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, అందుగుల సత్యనారాయణ, కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్, ఎగ్గడి కృష్ణ, వుండెల బాబురావు, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు పాల్గొని మాట్లాడారు..

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి, పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఅర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా



నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ, నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,ప్రతి పేద కుటుంబానికి చేయూతనందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుంద న్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు.

భారతశక్తి

# లే ఆఫ్స్ సీజన్

రప్పా.. రప్పా.. ఇటీవల చాలా ఫేమస్ అయిన డైలాగ్ ఇది. పుష్ప2 సినిమాలోని ఈ డైలాగ్ ఇటీవల రాజకీయాల్లో వాడుతున్నారు. ఇప్పుడు ఇదే డైలాగ్ ఐటీ కంపెనీలను కూడా తాకింది. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విశ్వరూపం చూపిస్తూండటంతో ఐటీ రంగంలో అనిశ్చితి ప్రారంభమయింది. దిగ్గజాలు కూడా ఉద్యోగుల్ని భారీగా తొలగిస్తున్నాయి. ఏఐ రంగంలో నియామకాలు చేపడుతున్నాయి. లే ఆఫ్స్ చేయకుండా ఆపలేకపోతున్నామని సుందర్ పిచాయ్, సత్యనాదెళ్ల లాంటి వారు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రక్రియ ఇప్పుడు ఇండియాకూ పాకినట్లుగా కనిపిస్తోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మ్యాన్ పవర్‌లో రెండు శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియా ఐటీ రంగంలోనూ లే ఆఫ్స్ భయం ప్రారంభమయింది.టీసీఎస్ లో ఆరు లక్షలకు మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో పన్నెండు వేల మందికి లేఆఫ్స్ ప్రకటించనుంది. ఇందకు ముందే టీసీఎస్ ఓ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. అత్యధిక కాలం బెంచ్ పై ఉండే ఉద్యోగుల్ని పంపించేయాలని డిసైడ్ అయింది. బెంచ్ పై ఉండేవాళ్లు.. తమ స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేసుకునే అవకాశం కంపెనీ ఇస్తుంది. దాని ప్రకారం అప్ డేట్ చేసుకుని ఏదో ఓ ప్రాజెక్టులో చేరిపోతే ఉద్యోగం ఉంటుంది. లేదంటే పోతుంది. ఇలా వారిని ఉద్యోగాల్లో ఉంచడానికి, ఉండటానికి అన్ని అవకాశాలు కల్పించిన తర్వాతనే లేఆఫ్స్ ప్రకటిస్తున్నారు కానీ.. వర్క్ లో ఉండగా.. మెయిల్స్ పంపడం లేదు.ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఐటీ కంపెనీలు.. బెంచ్ స్ట్రెంత్ నూ ఉంచుకుంటాయి. ఒకప్పుడు మ్యాన్ పవర్ అందుబాటు తక్కువగా ఉండేది. ఇప్పుడు ఓవర్ ఫ్లో అవుతోంది. పైగా ఆటోమేషన్ , ఏఐ సాంకేతికతలు రొటీన్ టాస్క్‌ల అవసరాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్ వంటి రోల్స్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇతర సంస్థలు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ సంస్థలు లాభదాయకతను కాపాడుకోవడానికి , క్లయింట్ డిమాండ్‌లకు అనుగుణంగా ఉండటానికి ఇలాంటి లేఆఫ్స్‌ను అనుసరించవచ్చని అంచనా. సైబర్‌సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో స్కిల్ గ్యాప్ కారణంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు సీనియర్ ఉద్యోగులు, ముఖ్యంగా మిడిల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నవారు, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా రీస్కిల్ చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఏఐ , ఆటోమేషన్ ఐటీ రంగాన్ని రీషేప్ చేస్తున్నాయి. ఇది రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ అవసరాన్ని బలంగా చెబుతోంది. సంస్థలు హై-వాల్యూ సర్వీసెస్ , అధునాతన సాంకేతికతలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ దిశగా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిందే.భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ అచ్చం ఈ డైలాగ్ తరహాలోనే ఉద్యోగులను ఊచకోత కోస్తోంది. 2025లో 12,261 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది, ఇది దాని మొత్తం 6,13,069 మంది ఉద్యోగులలో 2%ని సూచిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, నైపుణ్య అసమానతలు ఈ లేఆఫ్‌లకు ప్రధాన కారణాలుగా సంస్థ చెబుతోంది. ఈ నిర్ణయం మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లపై ఎక్కువ ప్రభావం చూపనుంది, ఇది ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ప్రకారం, 12,261 ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌లు, నైపుణ్య అసమానతల కారణంగా తీసుకోబడింది. కంపెనీ గతంలో ఉద్యోగుల శిక్షణ, రీస్కిల్లింగ్‌పై గణనీయమైన పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈ చర్య అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ లేఆఫ్‌లు ప్రధానంగా మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించబడింది. ఈ నిర్ణయం టీసీఎస్ యొక్క భవిష్యత్-సిద్ధమైన వ్యూహంలో భాగంగా, ఏఐ, కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులను పెంచడానికి తీసుకున్న చర్యగా టీసీఎస్ పేర్కొంటోంది.కఠినమైన బెంచ్ పాలసీ ఈ లేఆఫ్‌లలో కీలక పాత్ర పోషించింది. కంపెనీ నిబంధనల ప్రకారం, ఉద్యోగులు ఏడాదిలో కనీసం 225 రోజులు ప్రాజెక్టులలో చురుకుగా పనిచేయాలి, బెంచ్‌పై (ప్రాజెక్టు లేని స్థితిలో) గరిష్టంగా 35 రోజులు మాత్రమే ఉండాలి. ఈ పాలసీని అమలు చేయడంలో విఫలమైన ఉద్యోగులను లేఆఫ్ పేరుతో తొలగిస్తోంది. ఈ విధానం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. కొంతమంది ఈ విషయంలో కోర్టును ఆశ్రయించారు. ఈ ఒత్తిడి, అనిశ్చితి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.రంగంలో కొత్త నియామకాలు 2025లో 72% తగ్గాయి. ఇది ఉద్యోగ ఆకాంక్షులకు, ప్రస్తుత ఉద్యోగులకు సవాల్‌గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అగ్ర కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్‌ను దాదాపు నిలిపివేసి, ఉన్న ఉద్యోగులను తగ్గించడంపై దృష్టి సారించాయి. ఈ పరిస్థితి ఐటీ నిపుణులలో ఆందోళనను పెంచుతోంది, ఎందుకంటే కొత్త అవకాశాలు లేకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఈ తగ్గుదల కారణంగా, ఐటీ రంగం ఒకప్పుడు రంగుల ప్రపంచంగా భావించబడిన ఆకర్షణను కోల్పోతోంది.ఆధారిత ఆటోమేషన్, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు టీసీఎస్ లేఆఫ్‌లకు ప్రధాన కారణంగా సీఈవో వెల్లడించారు. ఏఐ ఆపరేటింగ్ మోడల్స్ సంప్రదాయ ఐటీ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి. క్లయింట్ డిమాండ్‌లో సంకోచం కంపెనీలను ఖర్చు తగ్గింపు చర్యలకు ఒత్తిడి చేస్తోంది.

# ఆదాయం తగ్గిందా..

## లెక్కలు ఏం చెబుతున్నాయ్

విజయవాడ, జూలై 29,

పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బు చలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025 ? 26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న.అయితే చంద్రబాబుఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి.ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 21 మందికి స్ట్రెయిట్ వార్నింగ్

విజయవాడ, జూలై 29,

మీరు బాగా పనిచేస్తే..పార్టీకి మేలు. మీ పొలిటికల్ ఫ్యూచర్ బాగుంటుంది. మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం. అంటూ ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పలుసార్లు ఎమ్మెల్యేలతో భేటీ అయి..అలర్ట్ చేస్తూ..వార్నింగ్‌లు ఇస్తూ వచ్చిన చంద్రబాబు..ఇప్పుడు ఏకంగా వన్ టు వన్ మీటింగ్‌లు పెట్టుకున్నారు.ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం..ఎమ్మెల్యేల పనితీరు..వారి మీద వచ్చిన ఆరోపణలు..క్యాడర్‌కు అందుబాటులో ఉన్న తీరు..ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటిపై ఆరా తీశారట. తనకు ఉన్న ఇన్ఫర్మేషన్, గ్రౌండ్ రిపోర్ట్ ప్రకారం ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నారట. ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట.నియోజకవర్గాల వారీగా ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలపై సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నారట. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఒక్కో ఎమ్మెల్యేలతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతున్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా కాస్త వెనుకబడ్డారనుకున్న ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడుతున్నారని అంటున్నారు.బాగా పని చేస్తున్న వారిని అభినందిస్తుండటంతో పాటు..లోపాలున్న చోట మొహమాటం లేకుండా సరిదిద్దుకోవాలని చెబుతున్నారు చంద్రబాబు. కొన్ని నియోజకవర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట అంతా సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న కొందరు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు కూడా వివరిస్తున్నారు.పలువురు ఎమ్మెల్యేలకు 60 నుంచి 65 శాతం మేరకే ప్రజా సంతృప్తి ఉన్నట్లుగా రిపోర్ట్ అందడంతో వారికి స్పెషల్‌గా క్లాస్ తీసుకుంటున్నారట. ముఖ్యంగా కొత్త ఎమ్మెల్యేలకు, ఫస్ట్ టైమ్ గెలిచిన వారికి పదే పదే హితబోధ చేస్తున్నారు చంద్రబాబు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దని చెబుతూ వస్తున్నారు. ప్రజలు, కార్యకర్తలతో మమేకం కావాలని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి క్లాస్ తీసుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. పనితీరులో మార్పు రావాలని, లేకపోతే అవసరమైన మార్పులు, చేర్పులు తప్పవని సీరియస్ వార్నింగ్స్ ఇస్తున్నారట.ఇదే సమయంలో శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను కూడా వారి ముందు పెట్టి వివరణ తీసుకుంటున్నారట. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని, అడ్డగోలుగా బిహేవ్ చేస్తే ఎవరి విషయంలోనైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. గాడి తప్పినా..పార్టీ లైను క్రాస్ చేసినా యాక్షన్ తప్పదని ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.త్వరలో మరికొందరి ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ కానున్నారు. సింగపూర్ పర్యటన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇస్తున్నా..సర్కార్ నడుపుతున్న పెద్దలుగా ఎంత బాగా పనిచేస్తున్నా..ఎమ్మెల్యేల పనితీరు చాలా కీలకమని భావిస్తున్నారట చంద్రబాబు. లోకల్‌గా ఎమ్మెల్యేకు మంచి పేరు లేకపోయినా..ఆయన పబ్లిక్‌లో ఉండకపోయినా..క్యాడర్ సమస్యలు పరిష్కరించకపోయినా.. తేడా కొట్టొచ్చని అంచనా వేస్తున్నారట. అందుకే ముందుగానే అలర్ట్ అయి ఎమ్మెల్యేలను సెట్‌రైట్ చేసే పనిలో పడ్డారట చంద్రబాబుఇప్పుడు కూడా ఎంత అలర్ట్ చేయాలో అంత అలర్ట్ చేస్తున్నామ్. ఏం సహకారం కావాలో చెప్పండి చేస్తామంటున్నామ్. అయినా కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా తిరుగుతామంటే ఇక మీ ఇష్టం. మంచి మార్కులు రాకపోతే టికెట్ కట్ చేయడానికి కూడా వెనకాడబోనని..ఇదే ఫైనల్ వార్నింగ్ చెప్తున్నారట. ఇప్పటికీ మించిపోయిందేమి లేదంటున్న బాబు..పద్దతి మార్చుకుని బాగా పనిచేయండి..మంచి ఫ్యూచర్ ఉంటదని భరోసా ఇస్తున్నారట. బాబు హితబోధతో అయినా ఎమ్మెల్యేల తీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

## గిరినాగు పిల్లలను ఆడవిలో వదిలిన ఆధికారులు

అనకాపల్లి

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం వాలాబు గ్రామ శివారులో విషనాగు (గిరినాగు) పాము గుడ్లు పెట్టింది. గుడ్లు పెట్టిన స్థలాన్ని పశువుల మేపుతున్న రైతులు గుర్తించగా, పాము వారిపై బుసలు కొడుతూ కాటు వేయబోయింది. భయంతో పారిపోయిన రైతులు ఈ విషయాన్ని అటవీశాఖకు సమాచారం అందించారు. సహాయక చర్యగా తూర్పు కనుమల వన్యప్రాణి సంరక్షణ సంస్థ ప్రతినిధులు కృష్ణ ప్రసాద్, మూర్తి కంఠి మహంతి అక్కడికి చేరుకుని పామును పరిశీలించారు. మూర్తి ఆడపాముగా గుర్తించి కొన్ని రోజుల పాటు అంతారాయం లేకుండా గమనించాలని సూచించారు. పాము అక్కడ గుడ్లు వదిలి వెళ్లిన అనంతరం, సంస్థ బృందం గుడ్లకు సంరక్షణగా వల కట్టించి ఉంచింది. నెలరోజుల్లోగా 30 పాము పిల్లలు బయటకు రావడంతో, అటవీశాఖ అధికారులు శివకుమార్, బీటు ఆఫీసర్ సాయి ప్రణీత్, వన్యప్రాణి బృందం కలిసి పాము పిల్లలను బాక్సుల్లో వేసి శంకరం రిజర్వ్ ఫారెస్ట్ లోకి సురక్షితంగా వదిలారు.

## కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ తో కలసి పనిచేయండి

### క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి లోకేష్ భేటీ

సింగపూర్:

క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అరుణ్ భాటియాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ లోని షాంగ్రీలా హోటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎపిలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులలో క్యారియర్ ఊఎంఅ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి పనిచేయండి. దీనిద్వారా 25శాతం విద్యుత్ వినియోగం తగ్గి పరసర్పరం ప్రయోజనకరంగా ఉంటుంది. 2050 జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడంలో మాకు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ తో రాబోయే వాణిజ్య, నివాస ప్రాజెక్టులలో లో-జిడబ్ల్యుపి (ఉశ్రీనిఎజీశ్రీ చిజీతీఎతినిణ ఖనీబివనిబితిజీశ్రీ) రిఫ్రిజిరెంట్స్, ఎనర్జీ ఎఫిషియంట్ సిస్టమ్స్ ఏర్పాటులో సహకారం అందించండి. ఎపిలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిర్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేయండి. విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందుతున్న టెక్ హబ్ లలో హైపర్ స్కేల్ డాటా సెంటర్లను స్థాపిన ఎపి ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలు, ప్రోత్సహకాలు, మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలని మంత్రి లోకేష్ కోరారు. క్యారియర్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ భాటియా స్పందిస్తూ... క్యారియర్ సంస్థ భారత్ లో టాప్ -3 ఊఎంఅ ప్లేయర్లలో ఒకటిగా ఉంది. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సహచర బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ×××

## ఏపీలో పెట్టుబడి అవకాశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

సింగపూర్:

ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను, ప్రభుత్వ పాలసీలను వివరించిన సీఎం చంద్రబాబుడేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు ఎపి అనుకూలమని వివరించిన సిఎం చంద్రబాబువిశాఖలో ఐటీ కంపెనీల స్థాపనకు అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేశామన్న సీఎండేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని వివరించిన ముఖ్యమంత్రిఅమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నట్టు స్పష్టం2026 జనవరి నాటికల్లా ప్రారంభం అయ్యే క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టమ్ లో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులకు అవకాశం ఉందన్న సీఎంసింగపూర్ కంపెనీలు క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలు పొందటంతో పాటు పరిశోధనలు చేయొచ్చని వెల్లడిఇప్పటికే గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ దిగ్గజ కంపెనీలు విశాఖకు వస్తున్నాయన్న మంత్రి నారా లోకేష్.

## కొనసాగుతున్న ఆపరేషన్ మహదేవ్

న్యూఢిల్లీ, జూలై 29,

జమ్ముకాశ్మీర్‌లో ఆపరేషన్ మహదేవ్ కొనసాగుతోంది. పహల్గామ్ దాడి ఉగ్రవాదులే లక్ష్యంగా ఆపరేషన్ మహదేవ్ చేపట్టారు. ఇప్పటికే ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన సులేమాన్ అలియాస్ ఆసిఫ్, గత ఏడాది సోనామార్గ్ టన్నెల్ పేల్చివేత కుట్రలో పాల్గొన్న జిబ్రాన్, ఉగ్రవాది హమ్జా అఫ్గానీ హతమయ్యారు.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు శాటిలైట్ ఫోన్ ఉపయోగించడంతో వెంటనే పారాకమాండోలు అప్రమత్తం అయ్యారు. ఉగ్రవాదుల నుంచి ఒక ఓ4 కార్బైన్ రైఫిల్, ఇతర ఆయుధాలను భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్నాయి. మరికొంతమంది ఉగ్రవాదులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనకు సులేమాన్ సూత్రధారి అని భద్రతా దళాలు భావిస్తున్నాయి. గతంలో పాకిస్థాన్ సైన్యంలో సులేమాన్ పని చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత లష్కరే తోయిబా కోసం సులేమాన్ పనిచేస్తున్నట్లు సమాచారం.ఓ వైపు పార్లమెంట్‌లో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న వేళ పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన ఆసిఫ్ ఎన్‌కౌంటర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఘటన తరువాత శ్రీనగర్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. హర్వాన్-లద్వాస్ ప్రాంతంలో మరికొంతమంది ఉగ్రవాదులు నక్కినట్టు అనుమానిస్తున్నారు. ఉగ్రవాదుల ఏరివేతకు భద్రత బలగాలు కూంబింగ్‌ను కొనసాగిస్తున్నాయి.పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు ఉగ్రవాదులు. ఎఖీఈ ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు.

## మంథనిలో ఘనంగా నాగపంచమి వేడుకలు

మంథని మంథని పట్టణంలో నాగపంచమి వేడుకలను భక్తులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు తెల్లవారుజాము నుండే నాగదేవతను పూజించి, పుట్టలలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగపంచమిని పురస్కరించుకొని మంథని పట్టణం పెంజరుకట్టలోని శ్రీ నాగమయ్య పుట్ట వద్ద, బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

# బస్సులో మంటలు? తప్పిన ప్రమాదం

హైదరాబాద్

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లలో గోపీచంద్ అకాడమీలు సమీపంలో బస్సులో మంటలు చెలరేగాయి. ఐటీ ఉద్యోగులను తరలించే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ఇంజన్లో ఒకసారిగా మంటలు అంటుకున్నాయి. బస్సు పెట్రోల్ బంకు వెళ్లి ఆయిల్ ఫిల్ చేసుకొని వస్తున్న క్రమంలో ఘటన జరిగింది. కాళీ బస్సు ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు ప్రమాదానికి గురికావడంతో ఐటి ఉద్యోగులు వెళ్లే సమయం కావడంతోటి భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది.

## పడిపోయిన భారీ వృక్షం? తప్పిన ప్రమాదం

మెదక్

రామాయపేట మండలం అక్కన్నపేట వద్ద భారీ చింతచెట్టు నేలకోరిగింది. మెదక్-సిద్దిపేట ప్రధాన రహదారి పై ఒక్కసారిగా చెట్టు విరిగిపడటంతో, అటుగా వెళుతున్న ఒక ఆటో, ద్విచక్ర వాహనం దానిక కింద వుండిపోయాయి. అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో ఆటో డ్రైవర్, ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి బయటపడ్డారు. భారీ వృక్షం రోడ్డు పై పడడంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపై వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి

## ధాన్యం కొనుగోలు టెండర్ల కుంభకోణం లో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్, సివిల్ సప్లై కమిషనర్, అధికారుల పాత్ర

### మిల్లర్లనుంచి వసూలు చేసిన కాంగ్రెస్ నేతలు

### ఈడీ, సీబీఐ, డీఆర్ఐ కి పిర్యాదు చేస్తాం: బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ జూలై 29,

పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు టెండర్ల కుంభకోణం లో సీఎం రేవంత్ ,మంత్రి ఉత్తమ్ ,సివిల్ సప్లై కమిషనర్ ,అధికారుల పాత్ర ఉంది. మేము ఈ కుంభ కోణం పై ఎనిమిది సార్లు ప్రెస్ మీట్ పెట్టినా కాంగ్రెస్ నుంచీ గానీ ప్రభుత్వం నుంచి గానీ స్పందన లేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం అయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ లో మా నేతలు కే టీ ఆర్ ,హరీష్ రావు ఈ అంశాన్ని లేవనెత్తినా స్పందన రాలేదు. హై కోర్టు ను కూడా ఆశ్రయించామ్ . ధాన్యం టన్నుకు 2230 రూపాయలు ఎక్కువగా బిడ్డర్లు రైస్ మిల్లర్ల నుంచి వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపారు. అక్రమంగా డబ్బులు చేరిన ఖాతాల వివరాలు సేకరించాం. ఇందులో మనీ లాండరింగ్ జరిగింది. ఈ రోజు బీ ఆర్ ఎస్ పక్షాన మేము సేకరించిన ఆధారాలతో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు ఫిర్యాదు చేశామని అన్నారు. సీబీఐ కి డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్సు కు కూడా ఫిర్యాదు చేస్తున్నాం. మొత్తం 700 పేజీలకు పైగా బుక్ లెట్ తయారు చేసి దర్యాప్తు సంస్థలకు పంపుతున్నామని అన్నారు. కచ్చితంగా ఈ కుంభకోణం లో దోషులకు శిక్ష పడుతుంది. ఎవ్వరూ తప్పించుకోలేరు. బీజేపీ ఈ విషయం లో స్పందించక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ దొంగల ముఠా గా వ్యవహరిస్తోంది. దండుపాళ్యం ముఠా లాగా దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ని బయట పెట్టానీ .దర్యాప్తు సంస్థలు దొంగలను పట్టుకునే దాకా విశ్రమించాం. 423 కోట్ల రూపాయలు అక్రమంగా వివిధ అకౌంట్లలోకి బదిలీ అయ్యాయి. హైకోర్టు ఎన్ని సార్లు కౌటర్ దాఖలు చేయమన్నా ప్రభుత్వం చేయకపోవడమే కుంభ కోణం జరిగింది అనడానికి రుజువు. మేము ఈ కుంభ కోణం పై మాట్లాడుతున్నా అవినీతి కొనసాగుతూనే ఉందని అన్నారు.

మాజీ మంత్రి కమలాకర్ మాట్లాడుతూ తొంభై రోజుల్లో 35 లక్షల టన్నుల ధాన్యాన్ని అమ్మేందుకు టెండర్లు పిలిచారు. ఈ టెండర్లలో మొదట్నుంచి ఇప్పటివరకు అవకతవకలు జరిగాయి. ప్రభుత్వ ఖజానా లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేట్ వారి ఖాతాల్లోకి వెళ్లాయి. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఈ అంశం పై ఫిర్యాదు చేసినా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయలేదు . .బీ ఆర్ ఎస్ కార్యకర్తల పై చిన్న ఫిర్యాదు చేస్తేనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తున్నారు . దర్యాప్తు సంస్థల మీద మాకు నమ్మకముంది. ఏసీబీ ఈ కుంభకోణం పై ఎందుకు స్పందించదు ? ఈ కుంభ కోణం పై రాష్ట్రం తో పాటు కేంద్రం లో ఎన్ని దర్యాప్తు సంస్థలు ఉన్నాయో అన్నింటికి ఫిర్యాదు చేస్తున్నాం . కేంద్ర మంత్రులు బండి సంజయ్ ,కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలిని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ,కార్పొరేషన్ మాజీ చైర్మన్లు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వాసుదేవ రెడ్డి ,సతీష్ రెడ్డి ,బీ ఆర్ ఎస్ నేత బొమ్మెర రామమూర్తి పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేసిన మంత్రులు

నల్గొండమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మంగళవారం నాడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసారు. ఐదు అడుగుల మేర మొత్తం 14 గేట్ల ద్వారా 78060 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటితో రసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం 587.20 అడుగులు. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం - 312.04 టీఎంసీలు. సాగర్ జలాశయం ప్రస్తుత నిల్వ - 305.62 టీఎంసీలు. ఇన్ ఫ్లో - 2,28,900 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో - 1,18,790 క్యూసెక్కులు

# కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు

## రెడ్డమ్మకు అవకాశం...

కడప, జూలై 29

కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది.

గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్.ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

# 1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్లు

విశాఖపట్టణం, జూలై 29,

ఏపీలో రోడ్లకు మహర్దశ రానుంది.రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు.రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నిర్దేశించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారుజాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు "ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి'' అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది.

# కోట్ల దుర్వినియోగం..

ఒంగోలు, జూలై 29

ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ నివేదిక ఆగస్టు మొదటి వారం నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అట్టడుగు స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అవినీతి, నాణ్యత లేని సరఫరాలు, ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.ఈ కార్యక్రమం డిసెంబర్ 15, 2023, ఫిబ్రవరి 3, 2024 మధ్య నిర్వహించారు. వార్డు నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతను క్రీడా పోటీల ద్వారా నిమగ్నం చేయడానికి రూపొందించారు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ఆటగాళ్ళు, అసోసియేషన్ సభ్యుల నుండి ఫిర్యాదులు వెలువడటం ప్రారంభించడంతో వివాదం మె?దలైంది. నాణ్యత లేని కొనుగోళ్లు, స్పోర్ట్స్ కిట్‌లను సక్రమంగా పంపిణీ చేయకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి.ఈ పథకం కింద అందించిన క్రికెట్ బ్యాట్‌లు, షటిల్ రాకెట్లు, బంతులు, టీ షర్టులు చాలా తక్కువ నాణ్యతతో ఉన్నాయని, అవి ఒకే ఒక్క ఆట తర్వాత నిరుపయోగంగా మారాయని పలువురు ఆటగాళ్లు విజిలెన్స్ అధికారులకు చెప్పినట్లు సమాచారం.వైసీపీ పాలనలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని అనేక మంది ఆటగాళ్లు పేర్కొన్నారు. ఆ ఫిర్యాదులో మాజీ క్రీడా మంత్రి ఆర్కే రోజా, మాజీ శాంఖ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిలపై ప్రత్యేకంగా ఆరోపణలు వచ్చాయి. దీంతో క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనసాగుతున్న విజిలెన్స్ విచారణతో పాటు స్వతంత్ర శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారుజిల్లా స్థాయిలో పూర్తయిన విజిలెన్స్ విచారణ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో జరుగుతోందని శాంఖ చైర్మన్ ఎ.రవి నాయుడు ధృవీకరించారు. ఆగస్టు 10 నాటికి తుది నివేదిక అందిస్తారని, రూ.60?65 కోట్ల దుర్వినియోగం బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.మిగిలిపోయిన స్పోర్ట్స్ కిట్‌లు ఏమయ్యాయో కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ కిట్‌లను కార్యక్రమం తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ చాలా మందికి అవి అందలేదని తెలుస్తోంది. విజేతల ఎంపిక సమయంలో రాజకీయ జోక్యం జరిగిందని, చివరి రౌండ్లలో వైసీపీ అనుబంధంగా ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆగస్టులో విజిలెన్స్ నివేదికలో ఏముంటుందో చూడాలి.

# మూసాపేటలో ఆక్రమణల నుంచి పార్కుకు విముక్తి

## పార్కు స్థలంలో కబ్జాలు తొలగించిన హైడ్రా

హైదరాబాద్

మూసాపేటలోని ఆంజనేయ నగర్ లో ఆక్రమణలకు హైడ్రా తొలగించింది. 2000 గజాల పార్కు స్థలంలో కబ్జాలు జరిగినట్లు హైడ్రా గుర్తించింది. మంగళవారం కబ్జాలను తొలగించింది. హుడా లేఔట్ ప్రకారం 2000 గజాలను పార్కు కోసం కేటాయించిన స్థలంగా నిర్ధారణ అయింది. యాసిన్ పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నట్లు పిర్యాదులు అందాయి. రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం యాసిన్ నిర్వహిస్తున్నాడు. దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగిస్తున్నాడు. జీహెచ్ఎంసి గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ. 50 లక్షలు విడుదల చేసింది. పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అయితే ఆ పనులను యాసిన్, అతని అనుచరగణం అడ్డుకున్నారు. మరోవైపు, లేఔట్ ప్రకారం పార్కును ఆభివృద్ధి చేయాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు. స్థానికులు జీహెచ్ఎంసి, పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేసారు. చివరకు హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసారు. దాంతో పూర్తి స్థాయిలో విచారించిన హైడ్రా, లేఔట్ ప్రకారం 2 వేల గజాల స్థలం.పార్కు కోసం కేటాయించినట్టు నిర్ధారించింది. పార్కులో ఆక్రమణలను తొలగించింది.

## డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టిన కవిత

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టింది. బీసీ రిజర్వేషన్స్ కోసం మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో పార్టీ అంతా ఢిల్లీ వెళ్లి కేంద్రప్రభుత్వం పైన పోరాటం చేస్తామని ప్రకటిస్తే కవిత మాత్రం డ్రామాలకు సిద్ధమైందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. నిరాహార దీక్ష చేస్తామని కవిత చెపుతుంది ..ఆమె ఏ హోదాలో దీక్ష చేస్తుంది? బీసీ లపైన చిత్తశుద్ధి ఉంటే మీ అయ్య ను తీసుకొని వచ్చి ఢిల్లీ లో బీజేపీ సర్కార్ పైన పోరాడు. ఆయన ఫార్మ్ హౌస్ లో పడుకుంటాడు..నువ్వు మీ అన్న డ్రామా లు ఆడుతున్నారు. బీజేపీ పైన మాట్లాడడానికి మీకు నోరు రాదు . మోడీ ని చూసి నువ్వు,మీ అయ్యా వణికిపోతున్నారని అన్నారు.

తెలంగాణ లో దీక్ష చేయాల్సిన అవసరం ఏముంది? అసెంబ్లీ బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపాం. ఆర్డినెన్స్ తెచ్చి గవర్నర్ కి పంపాం. మా చిత్త శుద్ధి లో ఏం లోపం ఉంది? మీ కల్వకుంట్ల డ్రామాలను తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు.

## భార్యా పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్తో సహజీవనం

జగిత్యాల

జగిత్యాల జిల్లాలో ఒక విచిత్ర ఘటన వెలుగుచూసింది. ఇద్దరు పిల్లల తండ్రి అయిన వ్యక్తి, తన భార్యను వదిలేసి ట్రాన్స్ జెండర్తో సహజీవనం చేసస్తున్నాడు. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్కు, పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్, హైదరాబాద్కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్య లాస్యను వదిలి, దీపుతో సహజీవనం ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య, మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్ కు రాకపోవడంతో ఆందోళన కు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో తన ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. రూమ్ కు తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు రాజశేఖర్, దీపు లను స్టేషన్కు తరలించి విచారణ ప్రారంభించారు. కాగా స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది.

# క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు త్వరలోనే శంకుస్థాపన

ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుతిరుపతి: ఆనాడైనా ఈనాడైనా క్రీడల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కట్టుబడి పనిచేస్తున్నారని, ఆయన నేతృత్వంలో క్రీడల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చిత్తూరు డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025(సీనియర్ మెన్ అండ్ ఉమెన్) పోటీలను మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. తొలుత పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో క్రీడాకారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు మొదటి నుంచి క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని వివరించారు. టీటీడీ, శాప్ నిధులతో ఆనాడే శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సును ఆయన నిర్మించారన్నారు. ఏపీ నుంచి అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేయాలనే సంకల్పంతో అంతర్జాతీయ క్రీడాకారులకు స్థలాలనిచ్చి అకాడమీల స్థాపనలకు కృషి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని కొనియాడారు. గత ముప్పై ఏళ్లుగా బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఫెడరేషన్లు సమర్థవంతంగా పనిచేస్తూ బ్యాడ్మింటన్ క్రీడను ముందుకు తీసుకెళ్లడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ క్రీడాసదుపాయాల కల్పనకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. అత్యుత్తమ క్రీడా విధానాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం తిరుపతి నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మ మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌లు అపారమైన కృషి చేస్తున్నారన్నారు.

## లారీ, ఆర్టీసీ బస్సు ఢీ.. పలవురికి గాయాలు

అనకాపల్లి జూలై 29

కశింకోట మండలం బయ్యవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బయ్యవరం జాతీయ రహదారిపై ముందు వెళు న్న లారీని బస్సు వెనకనుంచి ఢీకొంది. ప్రమాదం లో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు డ్రైవర్లు తో సహా ఎనిమిది మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు. బావట్ల నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బయ్యవరం వద్ద ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న బస్సు బలంగా లారీ ని ఢీకొంది.

## బిల్లు లేకుండా మొబైల్స్ కొనవద్దు

ఏలూరు

సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 480 మొబైల్స్ ను ప్రజలకు అందిస్తున్నాం. ఇప్పటి వరకు రూ. 5.33 కోట్లు విలువ కలిగిన 3456 సెల్ ఫోన్స్ 16 విడతలుగా ప్రజలకు అందించామని జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. ఏలూరులోని సురేష్ చంద్ర పోలీస్ స్కూల్ ఆవరణలో గల కళ్యాణ్ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి ఎన్. సూర్య చంద్ర రావు తో కలిసి అయన వివరాలు వెల్లడించారు.

ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అపరిచితుల వద్ద సెల్ ఫోన్ కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దు. చోరీ చేసిన సెల్ ఫోన్లను నేరస్తులు వివిధ నేరాల్లో వినియోగించే అవకాశం ఉంది. అటువంటి సెల్ ఫోన్లు తక్కువ ధరకు వస్తున్నాయనే ఉద్దేశంతో ఎటువంటి బిల్లు లేకుండా కొనుగోలు చేసి ఇబ్బందులకు గురికావద్దని అన్నారు. .

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆల్వాల్

ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుకుల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందజేయడం సంతోషకరమైన, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ తులం బంగారం కూడా కళ్యాణ లక్ష్మిలో షాదీ ముబారక్ లో చేర్చి ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన గుండారం యూత్ సభ్యులు.

కమాన్ పూర్

కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యలను గుండారం యూత్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల రాజును మరియు వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్యలను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో యూత్ సభ్యులు జూలపల్లి గ్రామంలో వైనాల రాజు గృహంలో శాల్వాతో సత్కరించి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బాణాల కుమార్, గుర్రాల రాకేష్, కందుల మారుతి, కుంభం అంజి, తంగెనపల్లి నరేష్, జంగిలిపోచాలు తదితరులు ఉన్నారు.


## సింహాద్రిలో నేత్రపర్వంగా గరుడ సేవ

సింహాచలం

నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం దేవస్థానం లో మంగళవారం గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## మదనపల్లె వన్ టౌన్ సిఐ సస్పెండ్

మదనపల్లె మదనపల్లె ఒకటవ పట్టణ సిఐ ఏరిసావల్లిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.



మదనపల్లెలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలపై సీఐ చురుకుగా స్పందించకపోవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అభియోగాలపై సీఐ ని జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నుంచి ఇచ్చిన పని అతిక్రమించిన వారిపై చర్యలకు వెనుకాడాదని తెలిసింది..

# రాజకీయాలకు నల్లారి గుడ్ బై...

తిరుపతి, జూలై 29



మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెబుతారా? ఇక విశ్రాంతి మేలన్న నిర్ణయానికి వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. సుదీర్ఘకాలం చిత్తూరు జిల్లా రాజకీయాలలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు కిరణ్ కుమార్ రెడ్డి. అయితే అనూహ్యంగా ఆయనకు ముఖ్యమంత్రి పదవి వరించింది. కనీసం మంత్రి పదవి చేపట్టక పోయిన ఆయనకు.. ఏకంగా సీఎం పదవి లభించింది. దాదాపు మూడున్నర సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. పాలనలో తనకంటూ ఒక మార్కు చూపించారు. అయితే రాష్ట్ర విభజన ఒకవైపు.. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోవైపు.. కిరణ్ నాయకత్వానికి గుర్తింపు లేకుండా చేసింది. అయితే దాదాపు 11 సంవత్సరాలు ఎటువంటి పదవులు చేపట్టలేదు. ఒక విధంగా రాజకీయాలతో గ్యాప్ వచ్చింది. ఇటువంటి సమయంలో పొలిటికల్ రిటైర్మెంట్ ప్రకటించడమే మేలన్న నిర్ణయానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో నల్లారి కుటుంబానికి ప్రత్యేక స్థానం. సుదీర్ఘకాలం నల్లారి అమర్నాథ్ రెడ్డి రాజకీయాలు చేశారు. 1987లో ఎమ్మెల్యేగా ఉంటూ మృతి చెందారు. దీంతో వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. కిరణ్ కుమార్ రెడ్డి తల్లి సరోజినమ్మ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 1989 ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 1994లో మాత్రం ఓడిపోయారు. 1999, 2004, 2009 ఎన్నికల్లో గెలిచారు. ప్రభుత్వ చీఫ్ విప్ గా పదవి నిర్వహించారు. 2009లో అసెంబ్లీ స్పీకర్ అయ్యారు. అయితే రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా మెలిగారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇక్కడి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాజీనామా చేశారు రోశయ్య. అలా 2010 సెప్టెంబర్ 25న ఏపీకి ముఖ్యమంత్రి అయ్యారు కిరణ్ కుమార్ రెడ్డి. తన మార్కు పాలనతో మంచి ఫలితాలు సాధించారు. కానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనతో నామరూపాలు లేకుండా పోయింది. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఐదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో తిరిగి ప్రవేశించారు. కానీ అక్కడ ఉండలేక 2024 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా బిజెపి తరపున పోటీ చేశారు కిరణ్ కుమార్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిథున్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఓడిన నాటి నుంచి నియోజకవర్గంలో పెద్దగా కనిపించడం లేదు. హైదరాబాద్ తో పాటు బెంగళూరుకె పరిమితం అవుతున్నారు. మొన్నటికి మొన్న రాజ్యసభ పదవిని ఆశించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందని కూడా అంచనా వేసుకున్నారు. అయితే ఆ పదవులేవీ దక్కలేదు. అయితే రాజకీయంగా వచ్చిన గ్యాప్ కారణంగానే కిరణ్ కుమార్ వెనుకబడ్డారన్న టాక్ ఉంది. అయితే ప్రస్తుతం కిరణ్ కుమార్ రెడ్డి వయసు 63. ఈ సమయంలో పొలిటికల్ గా రిటైర్మెంట్ తీసుకుంటే బెటర్ అని ఆయన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సన్నిహితుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# 11 రోజుల పాటు దసరా

విజయవాడ, జూలై 29,

విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో దసరా ఉత్సవాలు-2025కు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది దేవస్థానం. పోస్టర్ తోపాటు నవరాత్రుల ఏయే రోజు ఏ కార్యక్రమాలు చేపడతారు అనే వివరాలను వెల్లడించింది. అయితే ఈసారి 11 రోజులపాటు దసరా ఉత్సవాలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అమ్మవారిని ఆయా రోజుల్లో లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆలయ సిబ్బంది రెండునెలలు ముందుగానే ఏర్పాట్లు నిమగ్నం అవుతుంది. తాజాగా బెజవాడ కనకదుర్గ ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 దసరా మహోత్సవాలు మొదలుకానున్నాయి. అక్టోబర్ రెండు వరకు కంటిన్యూ జరుగుతున్నాయి. ఈ ఏడాది 11 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే అమ్మవారికి పట్టువస్త్రాలను సెప్టెంబర్ 29న సీఎం చంద్రబాబు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ప్రధాన పూజారి వెల్లడించారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ దుర్గమ్మ దర్శనం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆలయ ఈవో శీనా నాయక్. అక్టోబర్ 2న అనగా గురువారం విజయదశమి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణ నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు. 11 రోజులు ప్రతి రోజు సాయంత్రం నగరోత్సవాలు నిర్వహించనున్నారు. . 22న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ గాయత్రిదేవిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు కనువిందు చేయనున్నారు. 25న శ్రీ కాత్యాయినిదేవి , 26న శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం దర్శనం ఇవ్వనున్నారు. 27న శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహా చండీదేవి 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులను కనువిందు చేయనున్నారు. 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ ఒకటిన శ్రీ మహిషాసుర మర్దిగా, రెండున అనగా విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కనువిందు చేయనున్నారు. ఈ 11 రోజులు అమ్మవారు ఆయా రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆ సమయంలో అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తారని ఈవో తెలిపారు

# మాల్దీవులు దిగొచ్చింది...

న్యూఢిల్లీ, జూలై 29

సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం లక్షద్వీప్ గురించి నరేంద్ర మోడీ గొప్పగా చెప్పారని మాల్దీవుల ప్రభుత్వం అడ్డగోలుగా వ్యాఖ్యలు చేసింది. భారత దేశంలో పర్యాటకం అత్యంత అద్వానంగా ఉంటుందని.. సముద్ర తీర ప్రాంతాలను సంరక్షించుకోలేదని.. అందువల్లే అక్కడికి పర్యాటకులు ఎక్కువగా రారని పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యానించింది. అంతేకాదు ఆ వ్యాఖ్యలను సమర్థించుకుంటూ నెత్తి మాసిన చైనాతో అంటకాగింది. అయితే చైనా తో స్నేహం ఎంత ప్రమాదమో.. భారతదేశంలో విరోధం ఎంత ఇబ్బందికరమో మాల్దీవులకు తెలిసి వచ్చింది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడానికి సిద్ధమైంది. వాస్తవానికి చైనా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉంది కాబట్టి తమకు సహకరిస్తుందని మాల్దీవుల ప్రభుత్వం భావించింది. కానీ అది అంత సులభం కాదని.. తన అవసరాల కోసం మాత్రమే చైనా తమను వాడుకుందని మాల్దీవులకు అర్థమైంది. ఈ లోగానే మాల్దీవుల నుంచి భారత్ తన సైన్యాన్ని వెనక్కి రప్పించింది. ఎప్పుడైతే భారతదేశం మీద మాల్దీవుల ప్రభుత్వం అడ్డగోలుగా వ్యాఖ్యలు చేసిందో.. అప్పటినుంచి మన దేశం నుంచి పర్యాటకులు ఆ ప్రాంతానికి వెళ్లడం మానేశారు. దీంతో పర్యాటకపరంగా మాల్దీవులు తీవ్రంగా నష్టపోయింది. హోటళ్లు బోసిపోయాయి. వ్యాపారం లేక ఇతర సంస్థలు బోర్డు తిప్పేశాయి. దీంతో మాల్దీవులు ఒక్కసారిగా నేల చూపులు చూడడం మొదలుపెట్టింది. చైనాతో స్నేహం ప్రమాదకరమని.. భారతదేశాన్ని దూరం పెట్టడం తెలివి తక్కువ నిర్ణయం అని యి మాల్దీవులకు అర్థమైంది. ఆలస్యంగా నైనా గుణపాఠం నేర్చుకున్న ఆ ప్రభుత్వం ఒక్కసారిగా మోడీ శరణుజొచ్చింది. అంతేకాదు మా దేశాన్ని కాపాడాలి అంటూ కాళ్ళ మీద పడింది. వాస్తవానికి మాల్దీవులతో భారత్ ఎప్పుడూ శత్రుత్వాన్ని కోరుకోలేదు. కానీ మాల్దీవులే అనవసరంగా గెలుక్కుంది. చివరికి అది ఎంత ఇబ్బందికరమో ఆ దేశానికి తెలిసి వచ్చింది. దీంతో భారత ప్రధాని నరేంద్ర మోడీని తమ దేశానికి ఆహ్వానించింది. రెండు రోజులపాటు నరేంద్ర మోడీ అక్కడ పర్యటిస్తారు. మాల్దీవులలో పర్యటిస్తున్న ప్రధానికి అక్కడి అధికారులు, ప్రభుత్వం, ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మాల్దీవ్ రాజధాని మాలే ప్రాంతంలో రక్షణ మంత్రిత్వ శాఖ భవనంపై ఏకంగా అతిపెద్ద నరేంద్ర మోడీ భారీ చిత్రపటాన్ని ప్రదర్శించారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు.. మోడీకి అక్కడి సైనిక సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మోడీ నడిచి వస్తుండగా.. రక్షణ శాఖ కార్యాలయం పై నరేంద్ర మోడీ భారీ చిత్రపటం కనిపిస్తున్న దృశ్యాలను కొంతమంది సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. బలమైన నాయకుడు ఉంటే ఎంతటి రాజ్యమైనా సరే కాళ్ళ కిందికి రావాల్సిందేనని నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

## యర్రబాలెం గోశాలలో పరిశుభ్రతా చర్యలు

### -పరిశీలించిన నగర కమిషనర్ అలీంబాషా

యర్రబాలెం:మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం పారిశ్రామిక వాడ శ్రీకృష్ణానంద ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల లో గోవుల మూత్రం, పేడతో నిండిపోయి దుర్వాసన వెదజల్లడంతో పాటు గోవులు సైతం కాలు తీసి కాలు వేయలేని దుర్భర పరిస్థితి నెలకొంది. తాజాగా గోశాలలో ఓ లేగ దూడ మృత్యువాత పడి రెండు రోజులైనా దాని కళేబరాన్ని తొలగించలేదు. దీంతో కొందరు స్థానికులు మృతి చెందిన లేగదూడ కళేబరాన్ని గుర్తించి వీడియో తీయడంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం విదితమే. దీంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లు గోశాల సమస్యపై సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సోమవారం సంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, నగర కమిషనర్ అలీంబాషా, తహసిల్దార్ దినేష్ రాఘవేంద్ర లు హుటాహుటీన యర్రబాలెం గోశాలకు చేరుకొని నిర్వాహకుడు సతీష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలో అపరిశుభ్రతపై జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ గోశాల నిర్వాహకుడు సతీష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డ్రోజర్, బాబ్ కార్డ్ ల సహాయంతో గోశాలలోని గో మూత్రం, పేడలను తొలగించి శుభ్రం చేస్తోన్నారు. గోశాలలో జరుగుతున్న పనులను నగర కమిషనర్ అలీం బాషా, నగరపాలక సంస్థ ఏఈ ప్రవీణ్ లు పర్యవేక్షించారు.

==================================

## రామగిరి ఖిలాపై శ్రావణమాస సందడే సందడి.

ఆయుర్వేద మూలికలకు నిలయం రామగిరి ఖిలా.

రామగిరి దుర్గం లో చూడముచ్చటైన ప్రదేశాలు....

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పర్యాటకుల కోరిక....

పురావస్తు కు నిలయం రామగిరి ఖిలా.

శ్రావణమాసం వచ్చిందంటే ఖిల్లా పై శని సోమవారాల్లో సందడే సందడి ఉంటుంది. ప్రతి శ్రావణ మాసంలో మాత్రమే ఈ రామగిరి ఖిలాపై పర్యాటకులు వెళ్లి వస్తుంటారు. ఈ ఖిలాపై ఎన్నో కట్టడాలు మనకు దర్శనమిస్తాయి దీంతో ప్రతి శ్రావణమాసంలో లక్షల సంఖ్యలో పర్యాటకులు వచ్చి వెళ్లడం జరుగుతుంది. ఉమ్మడి కరీంనగర్ ప్రస్తుత పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రస్తుత రామగిరి మండలంలో బేగంపేట శివాలో గల రామగిరి ఖిలా చూడదగ్గ ప్రదేశాలకు నిలయంగా మారింది.

దాని విశేషాలు ఇలా ఉన్నాయి.

రామగిరి కి వెళ్లాలంటే పెద్దపల్లి నుండి మంథని కి వెళ్లే ప్రధాన రహదారి బేగంపేట క్రాస్ రోడ్డు నాగేపల్లి బస్టాండ్ వద్ద దిగి లోనికి వెళ్తే బేగంపేట గ్రామంలోని శివార్లలో మనకు రామగిరి కిల పైకి వెళ్ళవచ్చును. చారిత్రక ఆనవాళ్లకు సాక్ష్యంగా నిలు స్తూ.. అద్భుత కట్టడాలు.. శిల్ప కళలకు నిలయంగా ఉన్న రామగిరి ఖిల్లాపై శ్రావణమాసంలో సందడి మొదలైంది.. ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తూ... ఆహ్లాదాన్ని పంచే ఖిల్లాకు ఆధ్యాత్మిక కేంద్రంగానూ గుర్తింపు ఉంది.. వందల ఏళ్ల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లాకు రాముడు నడియాడిన నేలగా పేరుంది... రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా విని పిస్తున్నా.. ఆచరణలో మాత్రం అడుగు లు పడడం లేదు. అయితే ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అభివృద్ధి కోసం రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేయడంతో పర్యాటకులు, ఇక్కడిప్రజల్లో ఆశలు చిగురించాయి. ప్రస్తుత ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.

ప్రకృతి అందాలకు నిలయం..

ప్రకృతి అందాలకు రామగిరి ఖిల్లా నిలయంగా ఉంది, చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బిల్లాపై అద్భుత కట్టడాలు, కళా సంపద ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉంది. శ్రావణ మాసం మొదలు కావడంతో మరోసారి రామగిరి జిల్లా వైపు అందరి చూపు పడింది. ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి రమణీయ అందాలను ఆస్వాదించేందుకు ప్రకృతి ప్రేమికులు బిలాను సందర్శించేందుకు వస్తున్నారు. రామగిరి దుర్గంపై కాకతీయుల కాలం లో అపురూపమైన శిల్పకళలు, కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. రామగిరి ఖిల్లాపైశ్రావణ సందడిసమేతుడైన శ్రీరామచంద్రుడు లక్ష్మణు డు. ఆంజనేయుడితోపాటు వనవాస సమయంలో రామగిరి దుర్గంపై విడిది చేసినట్లుగా దీంతో పర్యాటక కేంద్రం గానే కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగానూ రామగిరి జిల్లా ప్రసిద్ధి చెందింది. 200 రకాలకు పైగా వన మూలికలు లభించే బిల్లా ఆయుర్వేద వైద్యానికి మూల కేం ద్రంగా ఉంటుందని చరిత్ర చెబుతుంది. చారిత్రక నేపథ్యమిదే..!క్రీ.శ1 శతాబ్దంలో రామగిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమిపుత్ర శాతకర్ణి పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు తవ్వ కాల్లో బయటపడిన ఆధారాలు తెలుపుతున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారు డు. అశోకుడు దుర్గాన్ని అభివృద్ధి చేశా రని చరిత్ర చెబుతుంది. క్రీ.శ 1158లో చాణక్య గుండ రాజును ఓడించి కాకతీ యులు రామగిరి దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతాపరుద్రుడు 1195 వరకు పాలించినట్లు చరిత్ర చెబుతోంది. ఖిల్లాలో నిర్మించిన ప్రవేశ ద్వారములుఓరుగల్లు మంత్రకూటముల శాసనాలు తెలియజేస్తున్నాయి. 1442 లో బహనీసుల్తాన్లు ఆక్రమించుకోగా, వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆధారాలున్నాయి. 1595 లో మొగలాయిలు, 1606లో గోల్కొండ నవాబులు, తర్వాత మహ్మదీయులు నిజాం కాలం వరకు పాలించారు. కోటకు ఇరువైపులా 9 ఫిరంగులు, 40 తోపులుం డగా కాలక్రమేణా కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది.

సంగీత నృత్యకళల ఆనవాళ్లు..

పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. శ్రీరామ చంద్రుడు వనవాసం సమయంలో ఖిలా పై తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిష్ఠించి నట్లు పురాణాలు చెతున్నాయి. సీత సమేత రాముడు, హనుమాన్ విగ్రహం, నంది, శ్రీరాముడి విగ్రహం వద్ద వెయ్యి మంది తలదాచుకునేలా విశాల ప్రదేశం ఉంది. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చిందని, చుట్టు పక్కల గ్రా మాలు వాడలుగా ఉండి ఆస్థానంలో సంగీత నృత్య కళాకారులు ఉండే ప్రాం తాన్ని భోగం వాడ అనేవారని, కాల క్రమేణా బోగంపేటగా మారింది. కాకతీ యుల కాలంలో నిర్మించిన కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతుంది. శిల్పసాం స్కృతిక సంపదకు తార్కాణంగా నిలు స్తూ నిర్మిం చిన రాతి కట్టడాలు ఇప్పటికి నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయి.

చూడాల్సిన ప్రదేశాలు..

రామగిరి దుర్గంలో అంతర్భాగంలో సాలుకోట, సింహాల కోట, జంగకోట, ప్రతాపరుద్ర కోట, అశ్వశాలకోట, కొలువశాల, మొఘల చరసాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి వాటితోపాటు సీతమ్మ బావి, పసరు బావి, సీతమ్మ కొలను, రహస్యమార్గాలు, సొరంగాలు, ఫిరం టగులు తదితర ప్రదేశాలు పర్యా టకులను ఆకట్టుకు నేలా ఉంటాయి. వన వాస సమయంలో శ్రీ రాముడు రామ గిరిపై కొద్దిరోజులు కుటీరం ఏర్పరుచుకొని సీతాదేవి, లక్ష్మణులతో ఉన్నారని చరిత్ర చెబుతుంది.

## తొమ్మిదవ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడి

మండపేట జూలై 29,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో దారుణం జరిగింది. ఆభం శుభం తెలియని చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని తీర్చిదిద్దాల్సిన గురువే మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటన వెలుగు చూసింది. నాలుగు నెలల క్రితం 9వ తరగతి విద్యార్థినిపై ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజు లైంగిక దాడికి తెగపడ్డాడు. అత్యాచారం చేసినట్లు ఎవరికైనా చెప్పితే చంపేస్తానని బెదిరించాడు. మూడు నెలలుగా పిరియడ్స్ రావడంలేదని హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళితే వైద్యురాలు గర్భవతి అని నిర్ధారించింది. బాధితురాలి తల్లిదండ్రులు నిందితుడు జయరాజ్ పై రాయవరం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వాటర్ ట్యాంక్ ఢీకొన్ని మహిళ మృతి

హైదరాబాద్ జూలై 29,

మణికొండ సుందర్ గార్డెన్ సమీపంలో వేగంగా వస్తున్న వాటర్ ట్యాంక్ ను యాక్టీవా వాహనం ఢీకొని శాలిని మృతి చెందింది. మణికొండ ప్రాంతంలో నివసిస్తున్న శాలిని తన పిల్లల్ని స్కూల్లో దింపి తిరిగి ప్రయాణం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద స్థలానికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త టెండర్లలోను పాతవారే

తిరుమల జూలై 29,

తిరుమల తిరుపతి దేవస్థానం పారదర్శకంగా చేపట్టిన తిరుమల కొండపై పెద్ద హోటల్ టెండర్ల నిర్వహణ ఆదిలోనే హంసపాదు ఎదురయ్య ఎలా ఉంది... దాదాపు ఆరు నెలలు పాటు కష్టపడి సిద్ధం చేసుకున్న టెండర్ల నిబంధనలు, విధి విధానాలు అన్ని వృధా అని తెలుస్తోంది. మంగళవారం నిర్వహించిన టెండర్లలో ఎక్కువ శాతం తిరుమల స్థానికులు తిరిగి మళ్లి ఇతరుల ద్వారా టెండర్లు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది.. ఇందుకు ఉదాహరణ టిటిడి టెండర్ బాక్సులు ఓపెన్ చేస్తున్న సమయంలో తాపీగా అధికారుల ముందరే తిరుమల స్థానికులు కూర్చొని టెండర్ బాక్సుల పరిశీలనలో పాల్గొనడం.. ఇవన్నీ చూస్తుంటే కొత్త డబ్బాలో పాత చింతకాయ పచ్చడిలా ఉందని కొంతమంది స్థానికులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు

## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

తిరుమల జూలై 29,

ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మంగళవారం నాడు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. చాలా ముఖ్యమైన నిసార్ (నాసా-ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ ) శాటిలైట్ ను లాంచ్ చేయబోతున్నాం. ఇందులో రెండు ముఖ్యమైన పేలోడ్స్ ఉంటాయి. ఈ శాటిలైట్ ను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారని అన్నారు.

జీఎస్ఎల్వీ మార్క్-2 రాకేష్ ద్వారా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నాం. బుధవారం ఉదయం 5.40 నిమిషాలకు ఈ ప్రయోగం జరగనుంది. భూ ఉపరితలం పరిశీలన, ఉపద్రవాల హెచ్చరికలు, అనేక రకాలుగా ఈ శాటిలైట్ ఉపయోగపడనుంది. 12 రోజుల్లో భూమి మొత్తము చుట్టేస్తుంది. శాటిలైట్ ద్వారా వచ్చే డేటా ను గ్లోబల్ కమ్యూనిటీ వెల్ఫేర్ కు ఉపయోగపడుతుందని వెల్లడించారు.

## శ్రీవారికి రూ.2.4 కోట్ల విలువ గల బంగారు శంఖం, చక్రం విరాళం

తిరుమల జూలై 29,

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి సుమారు రూ.2.4 కోట్ల విలువ గల బంగారు శంఖం, చక్రాన్ని విరాళంగా సమర్పించారు. చెన్నైకు చెందిన సుదర్శన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు మంగళవారం ఉదయం శ్రీవారి ఆలయంలో రంగనాయకుల మండపం వద్ద సుమారు 2.5 కిలోల బరువుతో కూడిన శంఖం, చక్రాన్ని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. అనంతరం అదనపు ఈవో దాతలను శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారికి భక్తులు అందించిన బంగారు శంఖం, చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం

న్యూఢిల్లీ జూలై 29,

అండమాన్ నికోబార్ దీవుల్లో సోమవారం అర్ధరాత్రి 12:11 గంటలకి 6.2 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. కాంప్బెల్ బేకు 62 కి.మీ. దూరంలో భూమి ఉపరితలం నుండి 10 కి.మీ లోతులో ప్రకంపనలు వచ్చాయి. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. హిందూ మహాసముద్రంలో, అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు అధికారులు.. దీని కేంద్రం ఇండోనేషియాలోని సబాంగ్కు 259 కి.మీ దూరంలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# పవన్ సినిమాలో సీన్స్ కట్

హైదరాబాద్, జూలై 29,



భారీ అంచనాల నడుమ విడుదలై ప్రీమియర్ షోస్ నుండే అభిమానుల నుండి డిజాస్టర్ టాక్ ని సొంతం చేసుకున్న చిత్రం పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు'. అసలే పాతబడిన సినిమా అని జనాల్లో ఈ చిత్రం పై అంచనాలే ఉండేవి కాదు. దానికి తోడు లెక్కలేనన్ని నెగటివ్ ప్రచారాలు విడుదలకు ముందు ఈ సినిమాకు జరిగాయి. ప్రీమియర్స్ పడే రోజు వరకు కూడా అసలు ఈ సినిమా విడుదల అవుతుంది అనే నమ్మకం ఎవరిలోనూ లేదు. అలాంటి సందిగ్ధ పరిస్థితుల్లో రిలీజ్ అయిన ఈ చిత్రానికి కచ్చితంగా పాజిటివ్ టాక్ రావాలి, లేదంటే సినిమా మసి అయిపోతుందని అభిమానుల్లో మొదటి నుండి ఉన్న భయం. చివరికి ఆ భయమే నిజమైంది. 700 , 800 రూపాయిలు పెట్టి థియేటర్స్ కి వెళ్లిన ఫ్యాన్స్ ఘోరమైన నెగటివ్ టాక్ చెప్పారు.వాళ్ళు అలా నెగటివ్ టాక్ చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఫస్ట్ హాఫ్ వరకు అభిమానులు సోషల్ మీడియా లో ఊగిపోయారు. ఈ రేంజ్ లో ఉంటుందని ఊహించలేదు, ఫస్ట్ హాఫ్ రేంజ్ సెకండ్ హాఫ్ కూడా ఉంటే సినిమా సూపర్ హిట్ అయిపోతుందని అంతా అనుకున్నారు. కానీ సెకండ్ హాఫ్ ని డైరెక్టర్ అడుగడుగునా అస్సాం నగరానికి సినిమాని నడిపించాడు. ఒక్కటంటే ఒక్క ఎలేవేషన్ సీన్ పండలేదు, దానికి తోడు కళ్ళు చెదిరిపోయే రేంజ్ చీప్ గ్రాఫిక్ సన్నివేశాలు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా ఆ గ్రాఫిక్ సన్నివేశాలు చూసి థియేటర్స్ లో నవ్వుకునే స్థితికి వచ్చేసింది. సోషల్ మీడియా నుండి అందుకున్న ఈ రివ్యూస్ ని మేకర్స్ బాగా గమనించారు. వెంటనే ట్రోల్ కి గురి కాబడిన సన్నివేశాలను తొలగించేసారు. యాగం సన్నివేశం లో పవన్ కళ్యాణ్ గాల్లోకి ఎగిరి బాణం వేసే సన్నివేశం దగ్గరలో ప్రీమియర్స్ షోస్ సమయంలో పవన్ కళ్యాణ్ కార్టూన్ వస్తుంది.కానీ ఇప్పుడు ఆ సన్నివేశం ఉన్న చోట సూర్యుడి కాంతి తో కవర్ చేశారు. అదే విధంగా కార్టూన్ తో పవన్ కళ్యాణ్ జెండాని పాతే సన్నివేశం ఒకటి ఉంటుంది. ఈ సన్నివేశం కూడా వేరే లెవెల్ ట్రోల్ కి గురైంది. మేకర్స్ ఆ సన్నివేశాన్ని ఇప్పుడు తొలగించేసారు. అదే విధంగా సినిమాకి అది పెద్ద మైనస్ గా మారిన సన్నివేశం ఏదైనా ఉందా అంటే, అది క్లైమాక్స్ సన్నివేశం అని చెప్పొచ్చు. పవన్ కళ్యాణ్ ఔరంగజేబు వద్దకు వస్తున్నప్పుడు ఎక్కడి నుండో ఒక ప్రళయం వచ్చేస్తుంది. ఆ తర్వాత సుడిగుండాల్లో కొట్టుకుంటూ వచ్చి ఔరంగజేబు చెయ్యి పట్టుకొని ఆయన్ని కాపాడుతాడు. అక్కడితో సినిమా ఎండ్ అవుతుంది గుర్తుందా?, ఇప్పుడు ఆ సన్నివేశాన్ని పూర్తిగా కట్ చేశారు. ఆంధీ వచ్చేసింది వద్ద సినిమాని ముగించేశారు. ఇదే ఈ సినిమాలో చేసిన మార్పులు చేర్పులు, ఇవి చేసిన తర్వాత మూవీ కి ఫ్యామిలీ ఆడియన్స్ నుండి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని మేకర్స్ అంటున్నారు.

# నిమిషకు బిగ్ రిలీఫ్

న్యూఢిల్లీ, జూలై 29, : చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. భారతీయ నర్సు నిమిషప్రియ విషయంలో అదే జరిగింది. ఆమె ఉరిశిక్షను రద్దు చేస్తున్నట్లు యెమెన్ అధికారులు కీలక ప్రకటన చేశారు. దీంతో ప్రియ కుటుంబసభ్యులు ఆనందంలో మునిగితేలుతున్నారు. భారత గ్రాండ్ ముఫ్తీ,సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం నుంచి సోమవారం రాత్రి ఈ ప్రకటన వెల్లడైంది. భారత విదేశాంగ శాఖ నుంచి అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఈ నిర్ణయం తీసుకునే ముందు యెమెన్ రాజధాని సనాలో ఓ కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి ఉత్తర యెమెన్ అధికారులు, అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ప్రియ ఉరిశిక్ష రద్దు కోసం భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్‌లో సూఫీ ముఖ్య పండితుడు షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ చర్చల కోసం ఓ బృందాన్ని నియమించారు. మరోవైపు అబుబాకర్ ముస్లియార్ ఉత్తర యెమెన్ ప్రభుత్వం-అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం నెరిపారు. ఆ చర్చలు ఫలించడంతో నిమిషప్రియ ఉరిశిక్ష రద్దుకు యెమెన్ అంగీకరించినట్లు ముఫ్తీ కార్యాలయం వెల్లడించిన ప్రధాన సారాంశం. మత పండితుల జోక్యంతో నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు అయినట్లు పేర్కొంది. ఆమె విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిమిష ప్రియ జైలు నుంచి విడుదల అవుతుందా? జీవిత ఖైదు పడే అవకాశం ఉందా? అనే దానిపై ఉత్కంఠ కంటిన్యూ అవుతుంది. మరణించిన యెమెన్ పౌరుడు తలాల్ మహదీ కుటుంబసభ్యులతో చర్చల తర్వాత తదుపరి నిర్ణయం వెలువడే ఛాన్స్ ఉంది. భారత ప్రభుత్వం,గ్రాండ్ ముఫ్తీ అబూ బకర్ అహ్మద్ సహా కొంతమంది మత పెద్దలు ఈ కేసులో జోక్యం చేసుకున్నారు. యెమెన్ హౌతీ అధికారులు గతంలో శిక్షను సస్పెండ్ చేశారు. ఇప్పుడు ఉరిశిక్షను అధికారికంగా రద్దు చేయడంతో నిమిషాకు కొత్త జీవితం ఇచ్చినట్లైంది. షేక్ అబూ బకర్ అహ్మద్ ఇస్లామిక్ పండితుడు. షరియా చట్టంపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉంది. భారతదేశంలో గ్రాండ్ ముఫ్తీ అనే బిరుదు అనధికారికంగా ఉన్నప్పటికీ, దేశంలోని సున్నీ ముస్లిం సమాజంలో ఓ కీలకమైన వ్యక్తిగా పరిగణించబడతారు. 2011లో నిమిషప్రియ నర్సు ఉద్యోగం నిమిత్తం కేరళ నుంచి యెమెన్‌కు వెళ్లింది. అక్కడ పలు ఆసుపత్రిలో పని చేసిన ఆమె తర్వాత సొంతంగా క్లినిక్ ప్రారంభించాలని నిర్ణయించుకుంది. యెమెన్ చట్టం ప్రకారం విదేశీ పౌరులు స్థానిక పౌరుడితో భాగస్వామ్యం ఉంటేనే ఆ వ్యాపారం చేయవచ్చు. ఈ క్రమంలో నిమిష నర్సుగా పని చేస్తున్నప్పుడు యెమెన్ జాతీయుడు తలాల్ అబ్దో మహదీతో పరిచయం మొదలైంది. చివరకు ఇద్దరు కలిసి 2015లో ఓ క్లినిక్ ప్రారంభించారు. ఆమె వ్యక్తిగత జీవితం నుండి ఫోటోలను దొంగిలించి వారు వివాహం చేసుకున్నారని తప్పుగా పేర్కొన్నాడు మహదీ. దీంతో క్లినిక్ సంపాదన తీసుకోవడం మొదలుపెట్టాడు. చివరకు నిమిష పాస్‌పోర్టు స్వాధీనం చేసుకున్నాడు. జరిగిన ఘటనతో మనస్తాపానికి గురైన నిమిష.. అధిక మోతాదులో మహదీకి మత్తుమందు ఇచ్చి చంపినట్టు అక్కడి చట్టాలు నిర్ధారించాయి. ఆమె పారిపోవడానికి ప్రయత్నించే క్రమంలో యెమెన్ అధికారులు అరెస్టు చేశారు. 2024 లో మహదీ హత్యకు నిమిషకు మరణశిక్ష విధించింది అక్కడి ప్రభుత్వం

# కవిత సీఎం అయితే...

హైదరాబాద్, జూలై 29

ఇటీవల జాగృతి మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత స్టేజ్ పైకి వచ్చే సమయంలో కొంతమంది సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. కవిత వారిని వారించినట్టు కనపడలేదు. ఆ నినాదాలు విని ఆమె బాగా సంతోషించారు. ఆ తర్వాత నిదానంగా ఏయ్ అల్లరి చేయకండి అంటూ సర్దిచెప్పారు. ఆరోజు జాగృతి తరపున బయటకు వచ్చిన వీడియోల్లో ఈ సన్నివేశం లేదు. కాస్త ఆలస్యంగా ఈ వీడియో బయటకు రాగా ఇప్పుడిది వైరల్ అవుతోంది. ఇంట్లో



కుంపటి తీర్చు కెసిఆర్ ముందుఅక్కడ ఆ అన్నా చెల్లి కొట్టుకుంటున్నారు.కవిత సీఎం అయితే కేసీఆర్.. సీఎం సీఎం అంటూ నినాదాలు చేస్తుంటే వినడానికి బాగానే ఉంటుంది కానీ, సమయం సందర్భం లేకుండా జాగృతి మీటింగ్ లో కవిత వచ్చేటప్పుడు సీఎం సీఎం అనే నినాదాలు ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. పోనీ కవితే సీఎం అభ్యర్థి అనుకుంటే, మరి కేసీఆర్ ఏంకావాలని మరికొంతమంది లాజిక్ తీస్తున్నారు. అటు కేటీఆర్ ఏమో.. కేసీఆరే మన నెక్స్ట్ సీఎం అంటున్నారు. ఇంతకీ ఆ ఫ్యామిలీలో ఎంతమంది సీఎం అభ్యర్థులు ఉంటారు. అసలు బీఆర్ఎస్ పార్టీ ఫ్యూచర్ ఏంటో తెలియదు కానీ, సీఎం సీటుకి అప్పుడే పోటీ మొదలైందంటూ కౌంటర్లు పడుతున్నాయి. ముందు ఇంటి రాజకీయాలు చక్కబెట్టుకోవాలంటూ నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. ఫ్యామిలీ పాలిటిక్స్.. పరిస్థితులు అనుకూలిస్తే రెండో దఫా అధికారం ముగిసేలోపు కేసీఆర్, కేటీఆర్ ని సీఎం చేస్తారని అనుకున్నారంతా. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే కేటీఆరే సీఎం అనే ప్రచారం జరిగింది. కానీ బీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో బొక్కబోర్లా పడింది, ఆ తర్వాత ఎంపీ ఎన్నికల్లో సున్నా సీట్లతో మరింత దారుణ పరాభవం మూటగట్టుకుంది. ఆ తర్వాత కేటీఆర్ కి జ్ఞానోదయం అయింది. కేసీఆరే మన నెక్స్ట్ సీఎం అంటూ ఆయన పదే పదే చెప్పడానికి కారణం అదే. కేసీఆర్ ముందు వరుసలో ఉంటేనే బీఆర్ఎస్ కి కాస్తో కూస్తో ప్రజాదరణ ఉంటుంది, ఆయన్ని వెనక్కి నెట్టి కేటీఆర్ ముందుకొస్తే అంతే సంగతులు. హరీష్ వర్గం అప్పుడే పక్కకు వెళ్తుంది, మిగతా నాయకులు కూడా తలోదారి చూసుకుంటారు. అందుకే కేటీఆర్ తండ్రి పేరుని వాడుకోవాలని చూస్తున్నారు. కానీ ఆయనకు చెల్లెలి రూపంలో శత్రువు తయారైంది. కవిత రాజకీయం, కేటీఆర్ ని మరింత అభద్రతా భావంలోకి నెట్టేస్తోంది. మన నాయకుడు కేసీఆర్, మన బాస్ కేసీఆర్ అంటూ కవిత కూడా గతంలో పదే పదే ప్రస్తావించేవారు. అయితే ఇప్పుడామె రూటు మార్చినట్టు తెలుస్తోంది. సీఎం సీఎం అంటూ తనని పొగిడేస్తున్న అభిమానులను ఆమె ఎందుకు వారించలేదు? మనం అధికారంలోకి వస్తే సీఎం అయ్యేది కేసీఆరేనని ఆమె ఎందుకు చెప్పడం లేదు? అంటే కవిత మనసులో ఏదో ఉంది. బీఆర్ఎస్ కి ప్రత్యామ్నాయంగానే ఆమె జాగృతిని తెరపైకి తెస్తున్నారు. జాగృతి రాజకీయాలతో బీఆర్ఎస్ కి కానీ కేసీఆర్ ఫ్యామిలీకి కానీ సంబంధాలు లేవని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే సీఎం సీఎం అనే నినాదాలను ఆమె ఆస్వాదించారు. కవిత రాజకీయం ఎలా ఉన్నా.. కేసీఆర్ కుటుంబం మాత్రం ప్రజల్లో మరింత పలుచన అవుతోందని అంటున్నారు నెటిజన్లు.

## రేవంత్ చేయి పట్టుకోనున్న రాజాసింగ్

హైదరాబాద్, జూలై 29,

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన తరువాత ఆ ఎపిసోడ్ పూర్తయ్యిందని అందరూ భావించారు. కానీ బీజేపీలో ఒక కొత్త డ్రామాకు తెరలేచింది. రాజాసింగ్ రాజీనామా విషయంలో పునరాలోచించాలని ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఆయనతో ఫోన్లో మాట్లాడిన ఆడియో క్లిప్ బీజేపీ లో మరో చర్చకు దారితీసింది. ఆయన పార్టీలో ఉంటేనే బాగుంటుందని కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు వారి అంతరంగాన్ని ఆ ఆడియో క్లిప్ ద్వారా బహిరంగపరచినట్లు తెలుస్తోంది. దానికి తోడు ఎంపీ



అరవింద్ సైతం ఒక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజాసింగ్ ఒక మిస్డ్ కాల్ తో పార్టీలో తిరిగి జాయిన్ అవుతారని కామెంట్ చేయడంతో మళ్లీ చర్చ ఊపందుకుంది. అయితే తాను బీజేపీలో తిరిగి చేరే ప్రసక్తే లేదని రాజా సింగ్ ప్రకటించడంతో పాటు అందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన ఎదురుదాడికి దిగడంతో దాదాపు ఆయన పార్టీతో తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది.తాను తిరిగి పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఫేక్ అంటూ తిప్పికొట్టారు. పార్టీలో ప్రస్తుతం పరిస్థితి బాగోలేదని, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధిని కొంతమంది అడ్డుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే మహిళా శక్తి పేరుతో కొంతమంది తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం తప్పని, తన నుంచి ఎవరికి హాని జరగదని స్పష్టం చేశారు.

అయితే గోషామహల్ నుంచి మాధవీలతకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోందిబీజేపీలో కరుడుకట్టిన హిందుత్వ వాదిగా పనిచేసిన రాజా సింగ్ అధ్యక్ష స్థానం ఇవ్వలేదని రాజీనామా చేసినట్లు వచ్చిన ఆరోపణలు తిప్పికొడుతూ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ రాజీనామా చేసినట్లు బహిర్గతమయ్యాడు. అయితే కరుడుకట్టిన హిందుత్వ వాది ఆయన ఈ నాయకుడు ఏ పార్టీలో చేరే అవకాశాలున్నాయనే విషయమై చర్చ ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎక్కువ అవకాశము ఉన్నట్లు గతంలో రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం తో పాటు, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి పాలనపై ఆయన ప్రశంసల వర్షం కురిపించడం చూస్తుంటే ఎక్కువగా ఆయన ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్

తిరుమల జూలై 29,

ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత మంత్రి మాట్లాడుతూ సింగపూర్ లో ఏపీ బ్రాండ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి. వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినింది. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు భయపడ్డారని అన్నారు.

పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతాం అంటే పూర్తిగా మద్దతు ఇస్తాం అనే ప్రయాణం సీఎం చేస్తున్నారు. 2 తేదీ గండికోటను కేంద్ర నిధులతో పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చూడతం. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో సంబంధించిన పర్యాటక ప్రాంతాలపై సమీక్ష తిరుపతి వేదికగా నిర్వహిస్తాం. తిరుపతి, శ్రీశైలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, ఎకో టూరిజం, వెల్నెస్ టూరిజం, అడ్వెంచర్స్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్ టూరిజం ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## పోలీసు కానిస్టేబుల్ పై హత్యాయత్నం

ఎన్టీఆర్ జూలై 29,

ఏ.కొండూరు పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ కాంతారావు పై హత్యాయత్నం జరిగింది. తనపై మేకల రవి అతని అనుచరులు రాడ్డుతో హత్యాయత్నం చేయబోయారని త్రుటిలో తప్పించుకున్నానని కానిస్టేబుల్ కాంతారావు మీడియాకు వెల్లడించారు. మంగళవారం ఉదయం వాళ్ళ దాడిలో బొటనవేలుకు,కడుపులో దెబ్బలు తగిలి తిరువూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నానని కానిస్టేబుల్ కాంతారావు తెలిపారు. తనని హత్యచేసేందుకు ఈరోజు రాడ్డుతో దాడి చేశారని ఆరోపించాడు.

# ఎయిర్ పోర్టు పనుల్లో ముందడుగు


వరంగల్, జూలై 29

వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రాష్ట్ర సర్కార్ మరో ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ నిధులను ముఖ్యంగా భూసేకరణంతో పాటు ఇతర అనుమతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉన్న సంగతి తెలిసిందే. అయితే బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో భాగంగా మరో 253 ఎకరాల భూమి కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కోరుతోంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం చాలా రోజులుగా కసరత్తు చేసింది. ఇందులో భాగంగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించింది.అదనంగా కోరిన 253 ఎకరాల భూమిలో రన్‌వే విస్తరణ కోసం టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ, నేవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్టలేషన్ విభాగాల పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన నిధులతో భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయనున్నారు.వరంగల్ లోని మామునూరు విమానాశ్రయం చాలా ఏళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా?. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ ప్రక్రియను కూడా శరవేగంగా పూర్తి చేసే దిశగా సర్కార్ అడుగులు వేసింది. అయితే పరిహారం విషయంలో రైతుల ఆందోళనల నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నిధులతో మిగతా భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వరంగల్ విమానాశ్రయం రాకతో.. జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు మెరగయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి

రంగారెడ్డి, జూలై 29

అభివృద్ధిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నగరం హైదరాబాద్. అనేక మందికి ఉపాధి కేంద్రంగా మారింది. దేశ విదేశాల నుంచి ప్రజలు, ఉద్యోగులు, కూలీలు ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. పర్యాటకంగా కూడా నగరానికి గుర్తింపు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తోంది. మరోవైపు కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిగలోకి మరో నగ అలంకరించబోతోంది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి విజయం తర్వాత, మీర్ ఆలం చెరువుపై రెండో కేబుల్?స్టేడ్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ వంతెన నగర రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే కాక, ఆర్థిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు.కొత్త కేబుల్?స్టేడ్ బ్రిడ్జి హైదరాబాద్‌లోని మీర్ ఆలం చెరువుపై నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడే ఎందుకు అంటే.. ఇది



చింతల్‌మెట్ రోడ్‌ను బెంగళూరు నేషనల్ హైవేతో అనుసంధానిస్తుంది. ఈ వంతెన ఓల్డ్ సిటీలోని బహదూర్‌పురా ప్రాంతంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటోంది. అంచనా వ్యయం సుమారు రూ.363 కోట్లుగా ఉండగా, వంతెన మొత్తం పొడవు 2.65 కిలోమీటర్లు, ఇందులో ప్రధాన వంతెన, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్‌లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక కీలక దశ.మీర్ ఆలం చెరువు కేబుల్ బ్రిడ్జి నాలుగు లేన్‌ల హై?లెవల్ వంతెనగా రూపొందించబడుతుంది, ఇది రవాణా సౌలభ్యంతోపాటు చూడడానికి ఆకర్షణగా కూడా ఉంటుంది. ఈ వంతెన డిజైన్‌లో దుర్గం చెరువు వంతెన లాంటి ఎక్స్‌ట్రాడోస్డ్ కేబుల్?స్టేడ్ సాంకేతికతను అనుసరించే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో రంగురంగుల లైటింగ్, ఆధునిక డిజైన్‌తో ఈ వంతెన నగరంలోని పర్యాటక ఆకర్షణలకు మరో మణిహారంగా మారనుంది. నాలుగు లేన్‌ల డిజైన్ రద్దీని తగ్గించి, సమర్థవంతమైన రవాణాను సాధ్యం చేస్తుంది. తక్కువ పిల్లర్లతో నిర్మాణం జరిగేలా రూపొందించబడి, చెరువు పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. వంతెన చుట్టూ వినోద కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధికి ఊతం ఇస్తుంది. స్థానిక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ, ఇది స్థానికులకు వినోద, ఆర్థిక అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.

# 31 నుంచి మీనాక్షి పాదయాత్ర

హైదరాబాద్, జూలై 29,

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ జులై 31 నుండి తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో సంబంధాలను బలపరచడం, ప్రభుత్వ విధానాలను ప్రచారం చేయడం కోసం అని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వారం రోజుల షెడ్యూల్ ను ఖరారు చేశారు. రోజుకో నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 8 నుండి 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తారు. పూర్తి డీటైల్స్ ప్రకటించాల్సి



ఉంది. మీనాక్షి నటరాజన్ ఫిబ్రవరిలో తెలంగాణ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు వరకూ దీపాదాస్ మున్షి ఉండేవారు. మీనాక్షి నటరాజన్ ఎన్‌ఎస్‌యూఐ నుండి పార్టీలో ఎదిగారు. మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌లో కీలక నేతగా పని చేశారు. 2009లో మధ్యప్రదేశ్‌లోని మండ్సౌర్ నుండి ఎంపీగా గెలిచారు. రాహుల్ గాంధీకి అత్యంత ఇష్టమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ప్రభుత్వం ఉన్నటికీ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం అంత చురుగ్గా లేదన్న అభిప్రాయంతో వారిని యాక్టివ్ చేసేందుకు మీనాక్షి నటరాజన్ ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఎన్నికలు కూడా రానున్న సమయంలో ప్రజల సమస్యలను నేరుగా వినడం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, వెనుకబడిన తరగతుల కుల గణన వంటి పథకాలను ప్రచారం చేయడానికిపాదయాత్ర అవసరమని నిర్ణయి?నికి వచ్చారు. ఈ పాదయాత్రను అంతర్గత సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకునే అవకాశం ఉంది. పార్టీలోని సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం మెరుగుపరచడం , అసంతృప్త నాయకుల సమస్యలను పరిష్కరించడం వంటివి మీనాక్షి నటరాజన్ చేపట్టే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన హామీలను అమలు చేసినప్పటికీ ఇంకా అనేక పథకాలు అమలు చేయాల్సి ఉందని.. అమలు చేసిన పథకాలు కూడా పూర్తిగా చేయలేదని విమర్శిస్తున్నారు. మొత్తం ఆరు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారని.. కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నగారా కూడా త్వరలోనే మోగనుండటంతో.. పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా మీనాక్షి నటరాజన్ ప్రణాళికలు రచిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ నేతల మధ్య సమన్వయం నెలకొల్పేందుకు ఆమె కృషి చేయనున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ఆమె స్వయంగా అడిగి తెలుసుకోనున్నారు. రాష్ట్రంలో 15 రోజులు పాటు ఉండనున్న ఆమె.. జూలై 29న పీసీసీ చీఫ్‌తో సమావేశం కానున్నారు.ఈ నెల 31 నుంచి ఏడు రోజుల పాటు జిల్లాల్లో ఆమె పాదయాత్ర మొదలవ్వనుంది. పరిగి సెగ్మెంట్ నుంచి పాదయాత్ర ప్రారంభించనున్న ఆమె తొలి దఫాలో పరిగి, అందోల్, ఆర్మూర్, ఖానాపూర్, చొప్పదండి, వర్ధన్నపేట సెగ్మెంట్లలో పర్యటిస్తారు. ప్రతి ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు రాత్రి బస కూడా ఏర్పాటు చేయాలని ఆమె భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలలో పాదయాత్ర చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం.ఒకవైపు పాదయాత్రలు చేస్తూనే మరోవైపు జిల్లాల పార్టీ ఇన్‌చార్జిలతో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్ కూడా నిర్వహించనున్నారు. దీనిలో భాగంగానే ముందుగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో రేపు సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వన్ టు వన్ మీటింగ్ నిర్వహించి.. రాష్ట్రంలోని పాలన, గ్రూపు రాజకీయాలపై సమాచారం తెలుసుకోనున్నారు.

# ఒక్క ఏడాదిలో ముగ్గురు కమిషనర్లా..

హైదరాబాద్, జూలై 29, (న్యూస్ పల్స్)

బల్దియాకు ఏడాది కాలంలోనే ముగ్గురు కమిషనర్లు వచ్చారు?వెళ్లారు. ఇప్పుడు బల్దియాను నాలుగో కమిషనర్ నడిపిస్తున్నాడు. ఏ ముహూర్తాన వాళ్లు గ్రేటర్ ఆఫీస్‌లో అడుగు పెడుతున్నారో కానీ..కాంట్రవర్సీలు, వివాదాలకు కేరాఫ్‌గా మారుతున్నారు. ఇప్పుడు లేటెస్ట్‌గా బల్దియా బాస్ ఆర్వి కర్ణన్ తీరు వివాదాస్పదంగా మారుతోంది. ఇప్పటికే ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు వివాదాస్పదం కాగా?తాజాగా ఆయన వైఖరిని నిరసిస్తూ ఉద్యోగులు ధర్నాకు దిగడం బల్దియాలో హాట్ టాపిక్ అయింది. తెలంగాణకు తలమానికం భాగ్యనగరం. హైదరాబాద్ మహానగరాన్ని శాసించే బల్దియా బాస్‌లు ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటికే నలుగురు కమిషనర్లు మారారు. రోనాల్డ్ రాస్ తర్వాత ఆమ్రపాలి..ఇలంబర్తి?ఇలా కమిషనర్లు వస్తున్నారు..అలా చూస్తుండగానే పోతున్నారు. ఇక తాజాగా కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఆర్వీ కర్ణన్ చుట్టూ వివాదాలు చుట్టుకుంటున్నాయి.కారణాలేవైనా తరచూ కమిషనర్లు మారుతుండటంతో బల్దియా పరిస్థితి గందరగోళంగా మారింది. ఇలంబర్తి కమిషనర్‌గా ఉన్నప్పుడు లోపాలను సరిదిద్ది, అడ్డగోలు వ్యవహారాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారన్న చర్చ ఉంది. అనేక అంశాలు గాడిన పడుతున్నాయన్న సందర్భంలోనే అనూహ్యంగా ఆయన్ను బదిలీ చేయడంతో..పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. రోనాల్డ్‌రాస్, ఆమ్రపాలి కూడా గ్రేటర్ని అర్థం చేసుకొని, గాడిలో పెట్టే టైమ్‌లోనే బల్దియా నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. తరచుగా కమిషనర్లను మార్చడం..అభివృద్ధి పనులు నిలిచిపోవడం..నిధుల కొరత కారణంగా జీహెచ్‌ఎంసీలో పాలన పడకేసే పరిస్థితి వచ్చిందంటున్నారు.ఇక తాజాగా కమిషనర్‌గా వచ్చిన ఆర్వి కర్ణన్ తీరుపై ఏకంగా ఉద్యోగులు ఆందోళన చేయడం చర్చనీయాంశం అవుతోంది. గతంలో ఏ కమిషనర్ తీరుపై కూడా ఉద్యోగులు నేరుగా ఆందోళనకు దిగిన దాఖలాలు లేవు. శానిటేషన్‌లోని పర్మినెంట్ కార్మికులకు, శానిటరీ సూపర్ వైజర్లకు బయోమెట్రిక్ పెట్టాలని నిర్ణయించడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అంతేకాదు ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లకు, బిల్ కలెక్టర్లకు ట్రేడ్ లైసెన్స్ జారీ..అడ్వర్టైజ్‌మెంట్ ఫీజు వసూలు పనులు అప్పగించారు కమిషనర్ కర్ణన్.నిబంధనల ప్రకారం ఆ పనులు లైసెన్స్ ఆఫీసర్లు లేదా మెడికల్ అధికారులు చేయాల్సి ఉండగా?తమకెందుకు అప్పగిస్తారంటూ కార్మికులు రోడ్డెక్కారు. కమిషనర్ చేసిన ఈ మార్పు ఇప్పుడు బల్దియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకు ముందు మాన్‌సూన్ టీమ్స్ కోసం ఈసుజి వెహికల్స్ కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచిన సమయంలోనూ కర్ణన్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయ్. దీంతో వర్షాకాల ఎమర్జెన్సీ బృందాలను ఏకంగాగ్రేటర్ నుంచి తప్పించి హైడ్రాకు అప్పగించింది సర్కార్.ఇక శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సానిటరీ జవాన్లకు బయోమెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని నిర్ణయించడంపైనా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అడిషనల్ కమిషనర్లను, డిప్యూటీ కమిషనర్లను ఇష్టారాజ్యంగా బదిలీలు చేశారనే విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. అడిషనల్ కమిషనర్లుగా ఉన్న నలుగురు అధికారుల్లో ఇద్దరిని మంత్రిత్వశాఖకి పంపించగా? మరొక ఇద్దరిని జాయింట్ కమిషనర్‌లుగా నియమించారు. దాంతో వాళ్లిద్దరు తమ పోస్టును తగ్గించారనే అసంతృప్తితో లాంగ్ లీవ్‌పై వెళ్ళిపోయారు.మరోవైపు వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ఒకేసారి 20మందికిపైగా డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేయడం కూడా వివాదాస్పదంగా మారింది. ట్రాన్స్‌ఫర్‌లతో కొత్తగా వెళ్లిన ప్రాంతాల్లో వర్షాకాల ఇబ్బందులను పరిష్కరించడంలో సదరు డిప్యూటీ కమిషనర్లు ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. బదిలీల విషయంలో కూడా కమిషనర్ అత్యుత్సాహంగా వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయ్.గ్రేటర్ పనిచేసే ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్లకు రెండు పనులను అదనంగా కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు కమిషనర్ ఆర్వి కర్ణన్. ఇంతకాలం లైసెన్స్ ఆఫీసర్లు వసూలు చేసే ట్రేడ్ లైసెన్స్ ఫీజు బాధ్యతను బిల్ కలెక్టర్లకు, ట్యాక్స్ ఇన్స్‌పెక్టర్లకు అప్పచెప్పారు. అంతేకాకుండా అడ్వర్టైజ్మెంట్ ఫీజులు కూడా వారే వసూలు చేయాలంటూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు ఏకంగా కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. వేల కోట్ల రూపాయల ఆస్తి పన్నులు వసూలు చేయడానికే తమకు టైమ్ సరిపోడం లేదని..కొత్తగా ఈ పనులు అప్పజెప్తే ఎలా పని చేయాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు పని పెరిగిపోగా మరొకవైపు టార్గెట్లు రీచ్ కావడం లేదంటూ మెమోలు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టం ప్రకారం ఇతరులు చేయాల్సిన పనులను తమతో చేయించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నిస్తున్నారు. వారి వాదనలోనూ నిజముందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎవరితో ఏ పని చేయించుకోవాలన్న అవగాహన లేకపోవడంవల్లే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రేటర్ ఎన్నికల ముందు కమిషనర్ కర్ణన్ తీసుకుంటున్న నిర్ణయాలు సర్కార్‌కు సమస్యగా మారే అవకాశాలున్నాయన్న టాక్ విన్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల దాకా అయిన ప్రస్తుత కమిషనర్ ఉంటారా? లేదా అనుభవజ్ఞులెవరినైనా ఐదో అధికారిని కమిషనర్‌గా సర్కార్ దింపుతుందో చూడాలి మరి..

# సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి

ఖమ్మం, జూలై 29

తెలంగాణలో భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయింది. ఫలితంగా విద్యుత్? కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఆటంకం ఏర్పడింది. నిల్వలు పడిపోయాయి.తెలంగాణవ్యాప్తంగాగత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీని కారణంగా అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. కాగా భారీ వర్షాల ప్రభావం సింగరేణికార్యకలాపాలపైనా పడింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి భారీ స్థాయిలో పడిపోయింది. వాస్తవానికి రోజుకు 2.20లక్షల బొగ్గు డిమాండ్? ఉండగా, వర్షాల కారణంగా నగటున లక్షన్నర టన్నుల కన్నా తక్కువ ఉత్పత్తి జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ బొగ్గును థర్మల్? విద్యుత్? కేంద్రాలతో పాటు అనేక పరిశ్రమలకు సరఫరా చేయాల్సి ఉండటంతో, ఆయా చోట్ల కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది.నిబంధనల ప్రకారం ప్రతి థర్మల్? కేంద్రంలో కనీసం 22 రోజులకు సరిపడా స్టోరేజీ ఉండాలి. కానీ భద్రాద్రి విద్యుత్? ప్లాంటులో ప్రస్తుతం, కేవలం 14 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉ



న్నట్టు సమాచారంఇంకా చెప్పాలంటే, ఇలా 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు లేని ప్లాంట్?లను రెడ్? లిస్ట్?లో పెడతారు. మరోవైపు ఈ బొగ్గు ఉత్పత్తి కొరత తెలంగాణ మాత్రమే కాదు, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా అనేక విద్యుత్? కేంద్రాలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్?లోని రాయలసీమ విద్యుత్? కేంద్రం, తెలంగాణలోని భద్రాద్రి సహా దేశంలోని 13 ప్లాంటులకు బొగ్గు కొరత కనిపిస్తున్నట్టు పలు నివేదికలు చెబుతున్నాయి.దేశీయంగా ఉత్పత్తి పడిపోవడంతో పాటు విదేశాల నుంచి దిగుమతి కావాల్సిన బొగ్గులో కూడా జాప్యం కనిపిస్తుండటంతో నిల్వలు మరింత పడిపోయినట్టు కేంద్ర విద్యుత్? మండలి వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్?లోని విద్యుత్? ప్లాంట్లకు బొగ్గు ఇంకా అందాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.దేశంలోని 184 థర్మల్? ప్లాంట్లకు ఎప్పటికప్పుడు బొగ్గును సరఫరా చేయాలి. వీటికి 2.15లక్షల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ్? బెంగాల్?లోని థర్మల్? ప్లాంట్లలో ప్రస్తుతం కొరత ఎక్కువగా కనిపిస్తోంది. ఉపశమనం కలిగించే విషయం ఏంటంటే.. ఉత్తర భారతంలో ఉన్న ప్లాంట్లలో బొగ్గు కొరత పరిస్థితులు ఇంకా కనిపించలేదు.కోల్? ఇండియా గనుల నుంచి బొగ్గు సరఫరా నిత్యం జరుగుతోంది. ఉత్తరాదిన వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ ఎలాంటి ఆటంకాలు లేవు.

==================================

# కమలం వైపు మల్లారెడ్డి చూపా...?

హైదరాబాద్, జూలై 29

మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పక్క చూపులు చూస్తున్నారన్న గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. ఆయన గులాబీ పార్టీలో ఉన్నా చూపంతా పక్క పార్టీలపైనే ఉందని చాలా రోజులుగా చర్చ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరిగింది. తన సన్నిహితుల ద్వారా ప్రయత్నం కూడా చేశారనే టాక్ నడిచింది.రెండు మూడు సందర్భాల్లో నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి



మరీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి ట్రై చేశారనే చర్చ జరిగింది. ఎలా గెలుస్తావో చూస్తానంటూ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌ను తొడగొట్టి సవాల్ చేసిన మల్లన్న? ప్రతిపక్షంలోకి మారగానే రేవంత్‌రెడ్డిని తన మనవరాలు పెండ్లికి పిలిచి..మనవళ్లతో సీఎం కాళ్లు మొక్కించారు. లాస్ట్‌కు బెంగళూరుకు వెళ్లి కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూడా కలిసి వచ్చారు మల్లారెడ్డి. అయినా కాంగ్రెస్ గూటికి చేరేందుకు క్లియరెన్స్ రాలేదట. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న మల్లన్న..ఎంతో అవసరమైతే తప్ప పెద్దగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని చెబుతున్నారు.అధికార కాంగ్రెస్‌లో చేరదామనుకుంటే సాధ్యం కాలేదు కాబట్టి కనీసం బీజేపీలోకైనా వెళ్దామని మల్లన్న భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం తనదైన స్టైల్లో పావులు కదుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. తన ఎంట్రీ కంటే ముందు తన కోడలు ప్రీతిరెడ్డిని బీజేపీలోకి పంపేందుకు మల్లారెడ్డి ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్‌తో మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి భేటీ అయ్యారని అంటున్నారు.పాతబస్తీలో బోనాల సందర్భంగా మేకల మండికి చెందిన ఓ బీజేపీ నేత ఇంట్లో బండి సంజయ్‌తో ప్రీతిరెడ్డి లంచ్ మీటింగ్‌లో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ప్రీతిరెడ్డి, బండి సంజయ్ ఫోటోలతో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేయడం చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోడలు అయిన ప్రీతిరెడ్డి..బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో భేటీ అవడం పొలిటికల్ టాపిక్ అయింది. ప్రస్తుతం మల్లారెడ్డి విద్యాసంస్థల బాధ్యతలు చూస్తున్నారు ప్రీతిరెడ్డి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మల్లారెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డిని బరిలో దింపాలని అనుకున్నా తర్వాత ఆ ఆలోచనను విరమించుకున్నారు. అప్పటి నుంచే మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీపై కొంత అసంతృప్తితో ఉంటూ వస్తున్నారట. ఇప్పుడు ఆయన కోడలు ప్రీతిరెడ్డి బీజేపీవైపు అడుగులేస్తున్నారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, బండి సంజయ్‌కి గ్యాప్ ఉందంటూ ప్రచారం జరుగుతుండటం..ఇద్దరి కోల్డ్ వార్ రచ్చకెక్కిన నేపథ్యంలో..గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ టికెట్ ఆశించిన ప్రీతిరెడ్డితో బండి సంజయ్ భేటీ అవడం హాట్ టాపిక్ అవుతోంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో మల్లారెడ్డి కుటుంబానికి ఉన్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని ఈటల రాజేందర్‌కు చెక్ పెట్టేందుకు బండి సంజయ్ ప్లాన్ చేస్తున్నారా అన్న చర్చ మొదలైంది.ఈ రాజకీయ సమీకరణాల్లో భాగంగానే కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి భేటీ అయ్యారనే టాక్ వినిపిస్తోంది. బండి, ప్రీతిరెడ్డి లంచ్ మీటింగ్‌పై బీఆర్ఎస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. టైమ్ చూసి మల్లారెడ్డి బీఆర్ఎస్‌ను వదిలి జంప్ అయ్యేందుకు రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తనతో పాటు కొడుకు భద్రారెడ్డి లేదంటే కోడలు ప్రీతిరెడ్డిని పోటీ చేయించే యోచనలో మల్లారెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు.సేమ్ టైమ్ బీజేపీలోకి వెళ్తే తన విద్యాసంస్థలకు, బిజినెస్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారట. కారులోనే ఉంటారా? కమలం గూటికి వెళ్తారా? అనేది మల్లారెడ్డి చెప్తే గానీ క్లారిటీ వచ్చేలా లేదు. కారు గుర్తుపై మేడ్చల్, మల్కాజిగిరి నుండి గెలిచిన మామ, అల్లుళ్లు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు వచ్చే ఎన్నికల దాకా బీఆర్ ఎస్ లోనే కొనసాగినా? కోడలిను మాత్రం కమలదళంలో చేర్చడం ఖాయమనే టాక్ నడుస్తోంది.

# సాహితీ విశ్వంభరుడు






(సినారె గారికి అక్షరాంజలి)
మట్టిలో మాణిక్యంలా హాలికులింట పుట్టి
కవితా నాగలితో సాహితీ సేద్యం చేపట్టి
జాతికి జవాన్ని జీవాన్ని ఇచ్చే
కృతులెన్నో పండించి
నిరంతరం అక్షర య్ఙంతో
సాహిత్య కళామతల్లి సేవలో
తపించిన తరించిన ధన్యశీలి!
ఆ కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం
తెలుగు కవితా వనితా పద లాస్యం!
పలికిన మాట తెలుగు వరాల మూట!
జనుల నాలికలపై నిలిచిన తేనె ఊట!
నాగార్జున సాగరం తెచ్చి
సాహితీ పిపాసను తీర్చిన
సాహితీ భగీరథుడు
కర్పూర వసంత రాయలతో
కావ్య కర్పూరాన్ని కౌశలంగా వెలిగించి
సాహితీ సుమసౌరభాలను
వెదజల్లిన సరసుడు!
తెలుగు గజళ్ళ నెమళ్ళతో
సాహిత్య నందనవనంలో
నాట్యమాడించిన అభినవ దర్శకుడు!
ప్రపంచ పదుల తో జీవన
సమస్యలకు పదిలమైన పరిష్కారాలను
అందించిన ప్రవీణుడు!
విశ్వంభరత్వం తో మహత్వ కవిత్వంతో
తెలుగు సాహిత్యానికి అగ్రతాంబూలమిచ్చిన
ఆధునిక సాహితీ విశ్వంభరుడు!
ఎందరో శిష్యులకు స్ఫూర్తిని
ఇచ్చిన ఆదర్శ గురుమూర్తి!
ఎందరో పరిశోధకులకు దిశా నిర్దేశం చేసి వారి దశను మార్చిన సాహితీ మార్గదర్శి!
ఎందరో కవులకు నిత్య స్ఫూర్తి! విశ్వసాహిత్యాన వెలిగే తెలుగు కీర్తి!
తెలుగుదనం పండిన దివ్య మూర్తి
సాహితీ మీనారే! మన సినారే!
సాహిత్య కళా విభూషణ
కవితా కళా ప్రపూర్ణ
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌదూరి నరసింహారావు
కవి, రచయిత, విశ్లేషకులు, విమర్శకులు

# అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాతో పహారా..





తిరుపతి జిల్లా ప్రతినిధి,(భారత శక్తి)జూలై 29: ప్రధానంగా పాడుబడ్డ బంగ్లాలు, పాడుబడ్డ నివాసాలు, జనవాసాలు తిరగలేని ప్రదేశాలలో, డ్రోన్ కెమెరా తో బీట్ నిర్వహిస్తున్న సమయంలో మర్రి చెన్నారెడ్డి కాలనీలోని స్మశాన వాటికలో ఏడుగురు యువకులు కూర్చుని మద్యం సేవిస్తున్నట్లు డ్రోన్ కెమెరా గుర్తించడం జరిగినది.దీంతో వెంటనే స్పందించిన డ్రోన్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు

స్మశాన వాటిక లోకి వెళ్లడమైనది.ఆకాశమార్గంలో డోన్ కెమెరాను చూసిన వెంటనే మద్యం సేవిస్తున్న ఏడుగురు యువకులు బిల్డింగ్ పై భాగంలో దాక్కునేందుకు ప్రయత్నించారు.దీంతో డ్రోన్ కెమెరా వారిని వెంబడించి వాళ్ళ దాక్కున్న ప్రదేశాన్ని కూడా గుర్తించడం జరిగింది.ఏడుగురు యువకులను డ్రోన్ కెమెరా సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది అక్కడే కౌన్సిలింగ్ ఇచ్చి అలిపిరి పోలీసు వారికి అప్పగించడం జరిగినది.బహిరంగ ప్రదేశాలలో, రైల్వే ట్రాక్లు సమీపంలో, పాడుకోట బంగ్లా, పాడుకోట నివాసాల మధ్యలో మద్యం సేవించవద్దని అసంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఎన్నిసార్లు చెప్పినా మార్పు రావకపోవడంతో వాళ్ళ మీద కేసులు నమోదు చేయడం జరిగినది.అంతేకాకుండా యువకులు తల్లిదండ్రులను కూడా పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది.తమ బిడ్డలు ఎక్కడ ఉంటున్నారో గమనించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంటుందని తెలియజేయడం జరిగినది.సమయం దాటిన తర్వాత అది ఉదయం కాని, సాయంత్రం కాని, అర్ధరాత్రి కాని మీరు గ్రహించి వెంటనే మీ బిడ్డలకు ఫోన్ ద్వారా వారు ఎక్కడున్నారు అనేది సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రుల మీద ఉందన్నారు. కొంతవరకు తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే తమ బిడ్డలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలియజేశారు. మీరు స్పందించి తమ బిడ్డలు ఎప్పుడు ఎక్కడ ఉంటున్నారో అనే దానిపై ఆరాతీసి ఉంటే స్మశానంలో మద్యం సేవించేందుకు ప్రయత్నించ్చరని తల్లిదండ్రులు తెలియజేశారు.మరోసారి ఇలాంటి ఘటనకు పాల్పడితే పోలీస్ శాఖ చాలా సీరియస్ గా వ్యవహరిస్తుందన్నారు

# కలెక్టర్ ని కలిసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి

సంగారెడ్డి (భారతశక్తి ప్రతినిధి) జూలై 29సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు.కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# సమగ్ర శిక్షఅభియాన్ ద్వారా ఒక వీల్ చైర్ 3 టి ఎల్ ఎం కిట్స్ భవిత కేంద్రం పిల్లలకు అందజేసిన ఎంఈఓ..



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 29:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని భవిత కేంద్రము నందు అలింకో క్యాంప్ (కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆఫ్ ఇండియా) కాన్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో ఒక వీల్ చైర్(శారీరక వైకల్యం) మరియు 3 టిఎల్ఎం కిట్స్(మానసిక వైకల్యం)గల చిన్నారులకు సమగ్ర శిక్షఅభియాన్ ద్వారా రావడం జరిగినది. వచ్చినటువంటి మెటీరియల్ ను సోమవారం భవిత కేంద్రం నందు ఎంఈఓ సైదా నాయక్ చేతుల మీదుగా చిన్నారులకు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు కావలసిన పరికరాలు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉచితంగా అందించబడుతుందని వీటిని తల్లిదండ్రులు ఉపయోగించుకొని చిన్నారులకు ఇంటి వద్ద ఉపయోగించాలని,భవిత కేంద్రాలలో ఈ చిన్నారులకు కావలసిన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయని,ఇందులో తర్ఫీదు పొందిన ఐఈఆర్పి లు ఉన్నారని, వీరి ఆధ్వర్యంలో చిన్నారులకు తర్ఫీదు ఇచ్చి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటూ,ఇంకా మన మండలంలో 18 సంవత్సరాల వరకు శారీరక, మానసిక వైకల్యం గల చిన్నారులకు ఉపకరణాలు అయినా లేక ప్రభుత్వ పాఠశాలలలో చదువుచున్న, ప్రత్యేక అవసరాల గల చిన్నారులకు,స్కాలర్ షిప్స్ కూడా ఎస్ఎస్ఏ అందిస్తున్నదని కాబట్టి బడికి వచ్చు చిన్నారుల తల్లిదండ్రులు,ప్రధానోపాధ్యాయులు ఉపయోగించుకోవాలని కోరనైనది.ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం ఎన్ఎస్పి క్యాంప్ ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, ఐఈఆర్పి శ్రీనివాస్,ఎల్ డి ఏ అలీమ్,మేనేజర్ జయరాజు,ఆయా నాగమణి మరియు తల్లిదండ్రులు,భవిత కేంద్రము చిన్నారులు పాల్గొన్నారు.

# నేడు చిలుకూరులో కామ్రేడ్

## దొడ్డ పద్మ అంత్యక్రియలు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 29:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు హుజూర్ నగర్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగసాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ దొడ్డనర్సయ్య సతీమణి కామ్రేడ్ దొడ్డ పద్మ మంగళవారం హైదరాబాదులో అనారోగ్యంతో అకాల మరణం చెందారు. వారికి జిల్లా కమ్యూనిస్టు పార్టీ పక్షాన విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి అంతక్రియలు బుధవారం సూర్యాపేట జిల్లా చిలుకూరు గ్రామంలో ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతున్నాయి, ఉదయం 9 గంటలకు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు. మండల పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల సభ్యులు, కార్యకర్తలు, సానుభూతిపరులు,బంధుమిత్రులు పాల్గొని వారికి సంతాపాన్ని ప్రకటించాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు.



# ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువులను స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి..



ఊమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారతశక్తి)జూలై 29:నిర్మల్ జిల్లా ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు. గడువు ముగిసిన పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని తెలిపారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలవుతాయి..



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 29: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ లో సగిలేరు విద్యార్థుల ప్రతిభ



పోరుమామిళ్ల (భారత శక్తి ప్రతినిధి)జూలై 29: డాకిక్ బాక్సింగ్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడవ ఇంటర్ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షి ప్ నేషనల్ సెలక్షన్, %జీమా% స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బద్వేల్ లోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూలులో, సగిలేరు గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారని ప్రిన్సిపాల్ నిరంజన్ వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జి పి చెన్నయ్య, పీడీ శ్రీకాంత్ రెడ్డి, కే.సుమన్ విద్యార్థులను అభినందించి మరెన్నో పథకాలు సాధించాలని కోరారు, గోల్డ్ మెడల్ ఎస్. కుమార్, కె. రామకృష్ణ, ఇ. మహేష్ బాబు ఎం.పెద్ద ఓబయ్య, పి.చరణ్, ప్రేమ్ సందీప్, ఎం.చరణ్ లు సాధించారు.సిల్వర్ మెడల్స్ కె.అరుణ్ కుమార్, జి.బెనహర్, ఎస్. దినేష్, జి.హర్షవర్ధన్ రెడ్డి, ఎం. సుదర్శన్, బ్రాంజ్ మెడల్ జే గురు తేజేశ్వర్, బి.అఖిల్ కె. విజయ్ రాకేష్ల ను పాఠశాల ఉపాధ్యాయులు కె.సుబ్బయ్య, బి.చిన్నయ్య,పి చిన్నయ్య,డి.వి సుబ్బారెడ్డి, సి.నాగరాజు, సుంకన్న , సుభాష్, శివ నారాయణ, నరేంద్ర, నాగేశ్వరరావు, హుస్సేన్, ఆదినారాయణ రెడ్డి, విజయ్, రచయిత బోల్లు రామ మోహన్, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం.



వేములవాడ, జూలై 29 (భారత శక్తి) : విద్య వ్యవస్థను మెరుగుపరిచి అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని,దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో, విద్యార్థులకు విద్య బోధన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి, వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద రూ 9 కోట్ల 20 లక్షల నిధులతో, మహిళా వసతి గృహము, హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎందృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు.విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు,రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ, పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి రూ 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు.2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు.నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు.ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు,స్థానిక నాయకులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాంజినేయులు కుటుంబానికి సంజీవని ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షలు రూపాయలు




పోరుమామిళ్ల (భారత శక్తి ప్రతినిధి) జూలై29: కడప జిల్లా పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ లో పనిచేస్తూ గుండెపోటు తో గత నెల 8 న మరణించిన రామాంజినేయులు కుటుంబానికి %ఖ్రా% ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సంజీవని ఇన్సూరెన్స్ ద్వారా %ూజజఖీ% శ్రీ నాయక్%×ఖీూ, ాూననశ్రీూాఎెటట% శాంతి ప్రియ %×ఖీూ%, మరియు %ణఎ.ఎెట% రామచంద్ర రావు చేతుల మీదుగా ఈ రోజు రాష్ట్ర ఫారెస్ట్ ఆఫీస్ మంగళగిరి లో సంజీవని ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షలు రూపాయలు మరియు ఇప్పటివరకు కట్టిన ప్రీమియం 9000 వేల రూపాయలు చెక్ అందచేయడమైనది. సంజీవని ఇన్సూరెన్స్ చనిపోయిన ఫారెస్ట్ అధికారి కుటుంబనికి ఆసరా ఉంటుందని అధికారులు తెలిపారు. %ణఎ.ఎెట% రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ శాలరీ అకౌంట్ కి మారాలని రామాంజనేయులు కుటుంబానికి కూడా బ్యాంక్ నుండి బెనిఫిట్స్ రావడానికి మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. వెంటనే రాష్ట్ర %ంఎఱ% బ్యాంక్ అధికారులతో పోన్ ద్వారా మాట్లాడి సమస్య ను రాష్ట్ర స్థాయిలో తీసుకెళ్లినందుకు అక్కడే ఉన్న ప్రొద్దుటూరు యూనిట్ వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక నెలలోనే రామాంజినేయులు కుటుంబానికి సంజీవని ఇన్సూరెన్స్ రావటానికి కృషి చేసిన కడప జిల్లా %ణఖీూ% వినీత్ కుమార్ సర్ కి,వారి సిబ్బంది కి మరియు పోరుమామిళ్ళ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి , గుంటూరు లో సహకరించిన ప్రెసిడెంట్ సంతోష్ గిరి కి ప్రొద్దుటూరు యూనిట్ తరుపున వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1 గా చేస్తా..

**396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు అందించే రాజీవ్ గాంధీ దొండపాడు-2 లిఫ్ట్ కి క్యాబి నెట్ ఆమోదం.**

**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్.**





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 29:పేదవారికి కడుపు నింపి ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమాలన్ని మీ%శీ%చిన సంక్షేమ పథకాలు భారత దేశ చరిత్రలో లేవన్ని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణం కౌండిన్య పంక్షన్ హాల్ నందు,మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో లబ్ధిదారులకి నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే హుజూర్ నగర్ నుండి సన్న బియ్యం పంపిణి చేసిన ఉగాది పర్వదినం నిలిచి పోతుందని,అలాగే తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణి సూర్యాపేట జిల్లా నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రెండు పథకాలు చరిత్ర లో గేమ్ చెంజర్స్ గా నిల్చిపోతాయన్నారు.గతంలో 10,600 కోట్లు ఖర్చు పెట్టి 89.95 లక్షల కార్డులకి 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం పంపిణి చేస్తే ప్రజాధనం దుర్వినియోగం అయిందని, అందుకే పేద వారి కడుపు నింపేలా 13,000 కోట్లతో 97.90 లక్షల కార్డులకి 3.10 కోట్ల మందికి కేజీ 57 రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణి చేస్తున్నామనిఅన్నారు. రైతులకి సన్న వడ్లు పండించేందుకు బోనస్ 500 ఇస్తున్నామని, సన్న వడ్లు సేకరించి మిల్లింగ్ చేసి దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారు కడుపు నిండా తినేలా రాజకీయాలకి అతీతంగా నూతన కార్డులు,సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని తెలిపారు. చింతలపాలెం మండలంలో గతంలో 12,000 కార్డులుంటే 1116 కొత్తగా ఇచ్చామని, గరిడేపల్లి మండలంలో పాతవి 17000 ఉంటే కొత్తవి 2446,హుజూర్నగర్ లో పాతవి 18000, కొత్తవి 2300, మట్టంపల్లి మండలంలో పాతవి 13,800 ఉంటే కొత్తవి 1400,వేళ్లచెర్వులో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1200,నేరేడుచర్ల లో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1700 అలాగే పాలకీడులో 7000 పాతవి ఉంటే 812 కొత్తవి మొత్తం 11,000 కార్డులు నూతనంగా మంజూరు చేశామని దీని ద్వారా 52,000 మందికి సన్న బియ్యం తినే హక్కు కల్పించామని తెలిపారు.18 సంవత్సరాల తర్వాత జూలై మాసంలో సాగు నీరు వదలటం జరుగుతుందని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ను ఇందిరా గాంధీ ప్రారంభించారని నేటికీ చెక్కు చెదరలేదని తెలిపారు.396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు అందించే రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ దొండపాడు 2 కి క్యాబినెట్ ఆమోదం తెలపటం జరిగిందని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గం ని రాష్ట్రములోనే నెంబర్ 1 గా చేస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

ఇంచార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లు ఒక్క కార్డు, ఇల్లులు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంట్, ఉచిత బస్సు, ఉద్యోగాలు,ఇలాంటి మంచి సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషితో ప్రతి పేదవారికి ఆహార భద్రత కల్పించే సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభించటం మన అదృష్టం అని అన్నారు. కార్డులు రాని వారు ఎవరు అందిలోన పడాల్సిన అవసరం లేదు అని అర్హులైన అందరూ రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్ చౌహన్,జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ మోహన్ బాబు,తహసీల్దార్ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలో ఘనంగా వన మహోత్సవం





వేములవాడ, జూలై 29 (భారత శక్తి) : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని,వాటిని సంరక్షించాలని, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా,ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రానున్నా రోజుల్లో అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో, వాతావరణ కాలుష్యం పెరుగుతుందని,ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా, తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.గ్రామాల్లో పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు.గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక



పోరుమామిళ్ల (భారత శక్తి ప్రతినిధి) జూలై 29: పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల సమావేశం కాసుల గురు ప్రసాద్ హాస్పిటల్ లో బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఆర్ఎంపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షులు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నారాయణ, పొద్దుటూరు అధ్యక్షులు బాలాజీలు, ముఖ్య అతిథులుగా హాజరైనారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీ డాక్టర్ ల పైన రకరకాల కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.అలాగే ప్రతి హాస్పటల్ లో ఆర్ఎంపీ డాక్టర్లు సర్టిఫికెట్లు రెన్యువల్ చేసుకోవడం జరిగినది. మరికొన్ని హాస్పిటల్లో జరగక చిన్నపాటి రక్త పరీక్ష పరికరాలు పెట్టుకుంటే వాటిపైన మరో రకంగా సమస్యలు సృష్టించడం. ఈ విధంగా ఆర్ఎంపీ డాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి, కనుక ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎక్కువగా రావడం అరా కొర్ర డబ్బులు ఇవ్వడం ఇలాంటి సమస్యలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉన్నదని, ఇంటి అద్దెలో కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు చదివించుకోలేక ఉట్టికి స్వర్గానికి లేని విధంగా ఆరోగ్య వైద్యులు ఉన్నారని వారన్నారు.ఒక వారం వ్యవధిలో పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ శేట్టెం సుబ్బరాయుడు కుటుంబ సమస్యలు అధికమై హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది. ఈ విధంగా జిల్లాల్లో కూడా అనేక ప్రాంతాలలో ఈ విధంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదు, ఆయా ప్రాంతాల్లోని కొంతమంది వ్యక్తులు కక్షపూరితమైన ధోరణితో ఆర్ఎంపీ డాక్టర్లను వేధించవద్దని జిల్లా ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. ఆర్ఎంపి వైద్యుడు ఒక ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న జలుబు దగ్గు, జ్వరము ఒళ్ళు నొప్పులు లాంటి సమస్యల కోసం ప్రజలు ఏ సమయంలో పిలిచిన వచ్చి వారి సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లాలో ముందు వరుసలో ఉన్నారని ఆర్ఎంపీ వైద్యులే వారన్నారు,అనంతరం మండల నూతన అధ్యక్షులుగా చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా బాలయ్యను, కోశాధికారి గురు ప్రసాద్, తో పాటు 14 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . కంబయ్య, శివారెడ్డి, సుధాకర్, దుర్గ భవాని, రమేష్, షేక్ నజీర్ భాష, నాయబ్, చెన్నయ్య, సోనీ, హుస్సేన్ బేగ్, గురు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# కడెం పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 29: మంగళవారం కడెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా: జి. జానకి షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేశారు.

స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం



దర్యాప్తులో వున్న కేసుల గురించి ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిబ్బందిని ఎవరెవరూ ఏయే విధులు నిర్వహిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని అన్నారు.నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గంజాయి వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఎడ తెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, పక్కనే కడెం ప్రాజెక్టు ఉన్నందున వరదలు సంభవించే ప్రాంతాల్లో సిబ్బంది చాలా అలర్ట్ గా ఉండాలని, ఏవైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే అధికారులు,సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారుఅనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.

# పొద్దు తిరిగే ఆరోగ్యం



పోషకాల్లో పొద్దు తిరుగుడు విత్తనాల తీరే వేరు. మిగతావాటితో పోలిస్తే విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు వీటిల్లో మరింత ఎక్కువ. ఇవి థైరాయిడ్ సక్రమంగా పనిచేయటానికీ తోడ్పడతాయి. పొద్దు తిరుగుడు పలుకుల్లో విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్ల వంటి యాంటీఆక్సిడెంట్లు దండిగా ఉంటాయి. ఇవి విశృంఖల కణాలను అడ్డుకోవటం ద్వారా క్యాన్సర్ల నివారణకు దోహదం చేస్తాయి. వీటిల్లోని లినోలిక్ ఆమ్లం క్యాన్సర్ నిరోధక కొవ్వు ఆమ్లంగా పనిచేస్తున్నట్టు అధ్యయనాల్లో తేలింది. నువ్వులు, వేరశనగలు, అవిసె గింజలతో పోలిస్తే పొద్దు తిరుగుడు విత్తనాల్లో ఈ ఆమ్లం మోతాదు చాలా అధికం. వీటిల్లోని విటమిన్ ఇ క్యాన్సర్ నిరోధకంగానే కాదు, కణస్థాయిలో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటానికీ తోడ్పడుతుంది. ఇలా గుండెజబ్బు నివారణకూ సాయం చేస్తుంది. పైగా చెడ్డ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల మోతాదులనూ తగ్గిస్తుంది. ఫైటోస్టెరాల్స్ అనే రసాయనాలు అదనపు కొవ్వును శరీరం గ్రహించుకోకుండా నిలువరిస్తాయి. ఇవీ గుండెకు మేలు చేసేవే. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయటానికి అయోడిన్, సెలీనియం తగినంత అవసరం. ఒక కప్పు పొద్దు తిరుగుడు పలుకులతో 24 మైక్రోగ్రాముల సెలీనియం అందుతుంది. ఇది రోజుకు అవసరమైన మోతాదులో సుమారు 34 శాతానికి సమానం. కప్పు పొద్దు తిరుగుడు విత్తనాలతో 150 మి.గ్రా మెగ్నీషియం, 0.5 మి.గ్రా పాంటోథెనిక్ ఆమ్లం లభిస్తాయి. ఇవి కండరాలు పట్టేయకుండా చూస్తాయి.

# మహా మెగ్నీషియం



మెగ్నీషియం గొప్ప పోషకం. ఇది గుండె లయ, కండరాల సంకోచాలు, రక్తపోటు అదుపు, ఎముక పుష్టి, శక్తిని పుట్టించటం వంటి 300కు పైగా అత్యవసర పనుల్లో పాలు పంచుకుంటుంది. అయినా చాలామందిలో మెగ్నీషియం మోతాదులు తక్కువగానే ఉంటుండటం గమనార్హం. దీన్ని తగినంత లభించేలా చూసుకోవటం పెద్ద కష్టమేమీ కాదు.

మెగ్నీషియం చాలా ఆహార పదార్థాలతో సహజంగానే లభిస్తుంది. వయసు, లింగ భేదాన్ని బట్టి మనకు సగటున రోజుకు 310 నుంచి 420 మి.గ్రా. మెగ్నీషియం కావాలి. అలాగని మరీ కొలుచుకొని పదార్థాలను తినాల్సిన అవసరమేమీ లేదు. మెగ్నీషియంతో కూడిన పదార్థాల ఎంపికలో కాస్త జాగ్రత్తగా ఉంటే చాలు.

గింజ పప్పులు, గింజలు: గింజ పప్పులు (నట్స్), గింజలు చిన్నవే గానీ మంచి పోషకాల గనులు. వీటిల్లో ప్రొటీన్లు, పీచు, ఆరోగ్యకర కొవ్వులతో పాటు మెగ్నీషియం వంటి ఖనిజాలూ దండిగా ఉంటాయి. సుమారు 30 గ్రాముల బాదంతో 80 మి.గ్రా., జీడిపప్పుతో 72 మి.గ్రా., వేరుశనగలతో 49 మి.గ్రా., గుమ్మడి గింజలతో 150 మి.గ్రా. మెగ్నీషియం లభిస్తుంది. చెంచాడు అవిసె గింజలు తీసుకుంటే 40 మి.గ్రా. అందినట్టే. అరకప్పు మొక్కజొన్న గింజలు తింటే 27 మి.గ్రా. లభిస్తుంది.

పప్పులు: పప్పు దినుసులూ తక్కువేమీ కాదు. కంది, పెసర, శనగ, మినప వంటి పప్పుల న్నింటిలోనూ మెగ్నీషయం బాగా ఉంటుంది. అరకప్పు ఉడికించిన శనగలతో 60 మి.గ్రా., అనపగింజలతో 40 మి.గ్రా. లభిస్తుంది.

పాలు, పెరుగు: పాలు, పెరుగు అనగానే క్యాల్షియమే గుర్తుకొస్తుంది. వీటిల్లో మెగ్నీషియం పాలూ ఎక్కువే. ఒక కప్పు పాలలో 27 మి.గ్రా., పావు కిలో పెరుగులో 42 మి.గ్రా. ఉంటుంది.

కూరగాయలు, ఆకు కూరలు: మెగ్నీషియం విషయంలో ముదురు రంగు ఆకు కూరలూ గొప్పవే. అరకప్పు ఉడికించిన పాలకూరతో 78 మి.గ్రా. లభిస్తుంది. అలాగే కూరగాయల్లో అరకప్పు బఠానీల్లో 31 మి.గ్రా., బంగాళా దుంపల్లో 48 మి.గ్రా. ఉంటుంది.

# పెరుగుతో హుషారు



పెరుగు పేగులకే కాదు.. మూడ్‌కూ మంచిదే. దీనిలోని ల్యాక్టోబాసిలస్ బ్యాక్టీరియా శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి.. కుంగుబాటు, ఆందోళన నివారణకు తోడ్పడుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా ఎలుకల్లో కుంగుబాటును వెనక్కి మళ్లిస్తున్నట్టు ఇంతకుముందు బయటపడింది. అయితే దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనాన్ని చేపట్టారు. రోగనిరోధక వ్యవస్థలో మధ్యవర్తిగా పనిచేసే ఇంటర్‌ఫెరాన్ గామా మోతాదులను ల్యాక్టోబాసిలస్ పర్యవేక్షిస్తున్నట్టు గుర్తించారు. ఇలా ఒత్తిడికి శరీరం స్పందించటాన్ని నియంత్రిస్తున్నట్టు.. కుంగుబాటు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు కనుగొన్నారు. దీంతో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసే ప్రొబయాటిక్స్ తయారీకి కొత్త సాధనాలు దొరికినట్టయ్యిందని భావిస్తున్నారు. మానసిక సమస్యలకు కొత్త చికిత్సల రూపకల్పనకిది దారితీయగలదని ఆశిస్తున్నారు.

# పెందలాడే భోజనం గుండెకు మేలు



ఉదయం పెందలాడే నిద్ర లేవటం, రాత్రి పెందలాడే పడుకోవటం ఎంతో మంచిదని డాక్టర్లు తరచూ చెబుతున్నదే. ఇది భోజనానికీ వర్తిస్తున్నట్టు ఫ్రాన్స్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 8 గంటలకు తొలి భోజనం(అల్పాహారం)తో ఆరంభించి రాత్రి 8 గంటలకు చివరి భోజనంతో తిండి తినటాన్ని ముగిస్తే గుండె, రక్తనాళాలకు మేలు చేస్తున్నట్టు బయటపడింది మరి. రోజులో తొలి భోజనం ఆలస్యమవుతున్నకొద్దీ.. ప్రతి గంటకూ 6% చొప్పున గుండెజబ్బు ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఉదాహరణకు- ఉదయం 8 గంటలకు అల్పాహారం చేసేవారితో పోలిస్తే ఉదయం 9 గంటలకు టిఫిన్ తినేవారికి 6% ఎక్కువగా గుండెజబ్బు వచ్చే అవకాశం ఉంటోందని తేల్చారు. ఇక రాత్రి 8 గంటలకు ముందే చివరి భోజనం చేసేవారితో పోలిస్తే రాత్రి 9 గంటల తర్వాత భోజనం చేసేవారికి గుండెజబ్బు ముప్పు 28% ఎక్కువగా ఉంటుండటం గమనార్హం. కాబట్టి ఆహారం విషయంలో అంతా జాగ్రత్తగా ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కొక్కరి ఆహార అవసరాలు ఒక్కోలా ఉన్నప్పటికీ వేళకు తినటం, భోజనానికీ భోజనానికీ మధ్య తగినంత విరామం ఉండేలా చూసుకోవటం, పడుకునే ముందు మరీ ఎక్కువగా తినకపోవటం మంచిదని చెబుతున్నారు. ఈ అధ్యయన ఫలితాలు మనదేశం విషయంలో మరింత ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి లక్షకు సగటున 235 మంది గుండెరక్తనాళ జబ్బు(సీవీడీ)తో మరణిస్తుండగా.. మనదేశంలో సగటున 272 మంది చనిపోతున్నట్టు 2020 నాటి గ్లోబల్ బర్డెన్ డిసీజ్ అధ్యయనం పేర్కొంటోంది. గుండెకు, మెదడుకు రక్త సరఫరా చేసే నాళాల్లో తలెత్తే పూడికలు, రుమాటిక్ గుండె జబ్బు వంటి వాటినీ గుండె రక్తనాళ జబ్బులుగానే పరిగణిస్తారు. వీటి మూలంగా 2019లో ప్రపంచవ్యాప్తంగా 1.86 కోట్ల మంది మృత్యువాత పడగా.. వీటిల్లో 79 లక్షల మరణాలకు అనారోగ్యకర ఆహారమే కారణం కావటం గమనార్హం. అల్పాహారం, చివరి భోజనం పెందలాడే పూర్తి చేస్తే రాత్రి పూట తగినంత సేపు ఉపవాసం ఉన్నట్టు అవుతుంది. అలాగే త్వరగా, క్రమం తప్పకుండా, నిర్ణీత వేళల ప్రకారం ఆహారం తీసుకోవటం వల్ల శరీరంలోని వివిధ అవయవాల జీవగడియారాలు సమ్మిళితమవుతాయి. ఇవి రక్తపోటు వంటి గుండె జీవక్రియ పనితీరు మీద ప్రభావం చూపుతున్నాయని అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి. ఫలితంగా గుండెజబ్బుల ముప్పు సైతం తగ్గుతోందన్నమాట.

గుండెపోటు, పక్షవాతం వంటివి తలెత్తటం, ఇవి ముదరటంలో ఆహారం కీలకపాత్ర పోషిస్తోందని తాజా అధ్యయనం నొక్కిచెబుతోంది.


పెందలాడే భోజనం చేయటం వల్ల ఇన్సులిన్‌కు కణాలు స్పందించే గుణం మెరుగవుతుంది. కణస్థాయిలో వాపు ప్రక్రియ తగ్గుతుంది.

రక్తంలో గ్లూకోజు స్థాయిలు బాగా అదుపులో ఉంటే గుండె రక్తనాళాల వ్యవస్థ మీద ఒత్తిడి తగ్గుతుంది.

రాత్రిపూట వేళకు భోజనం చేస్తే కంటి నిండా నిద్ర పడుతుంది.

ఇవన్నీ గుండెకు మేలు చేసేవే

# తెల్ల బియ్యం కన్నా దంపుడు బియ్యమే మిన్న ఎందుకంటే?



బియ్యం అనగానే మనకిప్పుడు బాగా పాలిష్ పట్టిన తెల్లటి బియ్యమే గుర్తుకొస్తాయి. కానీ ఒకప్పుడు దంపుడు బియ్యమే తినేవారు. చూడ్డానికి దుమ్ము పట్టినట్టుగా, ముదురు రంగులో కనిపిస్తుండొచ్చు గానీ.. నిజానికివి మంచి పోషకాల గనులు. వరి పొట్టు కింద ఉండే తవుడు పొరలో విటమిన్లు, ఖనిజాలు దండిగా ఉంటాయి. పాలిష్ పట్టినపుడు తవుడుతో పాటు ఇవన్నీ తొలగిపోతాయి. అందుకే తెల్ల బియ్యం కన్నా దంపుడు బియ్యమే మంచివని పరిశోధకులు చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు.

ఎముకలకు ఆరోగ్యం

వారానికి ఐదు, అంతకన్నా ఎక్కువసార్లు తెల్లబియ్యం తీసుకోవటం వల్ల మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిశోధకులు గుర్తించారు. తెల్లబియ్యాన్ని 50 గ్రాములు తగ్గించి, వాటి స్థానంలో దంపుడు బియ్యాన్ని చేర్చుకుంటే మధుమేహం ముప్పు 16% వరకు తగ్గుతున్నట్టు తేలింది కూడా. అంతేకాదు, రక్తపోటు పెరగటానికి దోహదం చేసే సోడియం పాళ్లు కూడా దంపుడు బియ్యంలో తక్కువే. ఇక పోషకాల పరంగా చూస్తే- మనం తిన్న ఆహారాన్ని శక్తిగా మలచటంలో కీలకపాత్ర పోషించే నియాసిన్, విటమిన్ బి3 వీటిల్లో చాలా ఎక్కువ. వీటిల్లోని మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

క్యాన్సర్ నివారకం

థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి, విశృంఖల కణాలను అడ్డుకోవటానికి తోడ్పడే సెలీనియం కూడా దంపుడు బియ్యంలో దండిగానే ఉంటుంది. వీటిల్లోని లిగ్నాన్లనే పాలీఫెనాల్స్ పేగుల్లోకి చేరిన తర్వాత ఫైటోఈస్ట్రోజన్ ఎంటెరోలాక్టేన్‌గానూ మారతాయి. ఇవి క్యాన్సర్ నివారకంగా పనిచేయటమే కాకుండా గుండె ఆరోగ్యంగా ఉండటానికీ దోహదం చేస్తాయి. ఇక వీటిలోని పిండి పదార్థం నెమ్మదిగా జీర్ణమవుతుంది. అందువల్ల రక్తంలో గ్లూకోజు స్థాయులు అంత త్వరగా పెరగవు. కడుపు నిండిన భావన కలిగించటం వల్ల వెంట వెంటనే ఆకలి వేయదు కూడా.

# కాఫీ బలం

వృద్ధాప్యంలో బలంగా ఉండాలనుకుంటే మధ్యవయసులో కాఫీ, టీ కాస్త ఎక్కువగా తాగి చూడండి. వీటి రూపంలో కెఫీన్ ఎక్కువగా తీసుకున్నవారికి మలి వయసులో శారీరక బలహీనత తక్కువగా ఉంటున్నట్టు నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యయనంలో తేలింది మరి. వృద్ధాప్యంలో సహజంగానే బలం, శారీరక, మానసిక సామర్థ్యం తగ్గుతాయి. దీంతో ఇతరుల మీద ఆధాపడాల్సి వస్తుంటుంది. ఇలాంటి పరిస్థితిని తగ్గించుకోవటానికి కెఫీన్ తోడ్పడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. సగటున 53 ఏళ్ల వయసుగలవారిని ఎంచుకొని దాదాపు 20 ఏళ్ల పాటు పరిశీలించారు. అసలే కాఫీ తాగనివారితో పోలిస్తే- రోజుకు నాలుగు కప్పుల కాఫీ తాగినవారికి వృద్ధాప్యంలో దుర్బలత్వం వచ్చే అవకాశం తక్కువగా ఉంటోందని కనుగొన్నారు. రోజూ టీ తాగేవారిలోనూ ఇలాంటి ఫలితమే కనిపించింది. దీనికి కారణం కెఫీనేనని భావిస్తున్నారు. అలాగని కాఫీ, టీలు మరీ ఎక్కువగా తాగితే ప్రమాదమే. మితిమీరకుండా చూసుకుంటేనే మంచి ఫలితం కనిపిస్తుంది.

# గుండెకు చేప బలం

కుటుంబంలో ఎవరికైనా గుండెజబ్బుందా? అది మీకు రావొద్దని అనుకుంటున్నారా? అయితే చేపలు తినండి. వీటిల్లోని కొవ్వు ఆమ్లాలు గుండెజబ్బు నివారణకు తోడ్పడుతున్నట్టు కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూటెట్ అధ్యయనంలో బయటపడింది. సాల్మన్, మాకెరెల్, హెరింగ్, సార్‌డైన్ వంటి చేపల్లో ఈపీఏ, డీహెచ్‌ఏ రకం ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు దండిగా ఉంటాయి. ఈ కొవ్వులు మన శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటాయి. వీటిని మన శరీరం తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టే ఇవి విధిగా లభించేలా చూసుకోవటం మంచిదని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. గుండెజబ్బు బాధితులు గల కుటుంబసభ్యులకిది మరింత ముఖ్యమని తాజా అధ్యయనం పేర్కొంటోంది. పరిశోధకులు గుండెనొప్పి, గుండెపోటు, గుండె ఆగటం, పక్షవాతం వంటి జబ్బుల తీరుతెన్నులను పరిశీలించి మరీ ఈ విషయాన్ని గుర్తించారు. గుండెజబ్బు కొంతవరకు వంశపారంపర్యంగా వచ్చే మాట నిజమే. కవలలపై చేసిన అధ్యయనంలో ఇదెప్పుడో బయటపడింది. కానీ దీనికి కారణమవుతున్న జన్యువులను గుర్తించటం చాలా కష్టం. ఎందుకంటే జన్యువులు, పరిసరాలు రెండింటితోనూ గుండెజబ్బు ముడిపడి ఉంటుంది. కాబట్టే పరిశోధకులు కుటుంబ చరిత్ర, తినే ఆహారం మీద దృష్టి సారించారు. గుండెజబ్బు లేని 40వేల మంది సమాచారాన్ని ఇందులో విశ్లేషించారు. అధ్యయనకాలంలో వీరిలో 4వేల మందికి గుండెజబ్బు వచ్చింది.



తల్లిదండ్రులు లేదా సహోదరుల్లో ఎవరికైనా గుండెజబ్బు ఉండటం, రక్తంలో ఈపీఏ/డీహెచ్‌ఏ మోతాదులు తక్కువగా ఉండటం.. ఈ రెండూ గలవారికి గుండెజబ్బు వచ్చే అవకాశం 40% ఎక్కువగా ఉంటున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అదే గుండెజబ్బు కుటుంబ చరిత్ర ఒక్కటే గలవారికైతే ముప్పు 25% మాత్రమే ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. రక్తసంబంధీకుల్లో ఎవరైనా గుండెజబ్బు బారినపడ్డట్టయితే ఆ కుటుంబ సభ్యులు మరింత ఎక్కువగా చేపలు తినటం మేలు చేస్తున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.



# ఆసియా కప్‌లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదు

ఆసియా కప్‌లో భాగంగా సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో భారత్ , పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరగనుంది. అయితే ఈ షెడ్యూలు విడుదలైన తర్వాత నుంచి సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో టీమ్‌ఇండియా.. ఆ దేశంతో క్రికెట్ మ్యాచ్ ఆడకూడదంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. అయితే ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఆసియా కప్‌లో మొత్తంగా టీమ్‌ఇండియా గరిష్ఠంగా మూడుసార్లు పాకిస్థాన్‌తో తలపడే అవకాశం ఉంది.

'ఇది ద్వైపాక్షిక పోటీ కాదు. బహుళ దేశాలు పాల్గొనే టోర్నమెంట్లో జరిగే మ్యాచ్. పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్‌లు ఆడకుంటే.. దాయాది జట్టుకు భారీ ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి అది సరికాదు' అని అధికారిక వర్గాలు అంటున్నాయి. అలాగే ఈవిషయంపై క్రీడా మంత్రిత్వశాఖ అధికారులు కూడా మాట్లాడారు. 'ప్రస్తుతానికి, జాతీయ క్రీడా పాలన బిల్లు ఇంకా ఆమోదం పొందలేదు. కాబట్టి.. బీసీసీఐక్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదు. అయితే బీసీసీఐ ప్రజల మనోభావాల మీద ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం' అని వారు అన్నారు. అయితే పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక క్రీడా సంబంధాలకు మాత్రం తావులేదని క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) కేజీఎస్ ధిల్లాన్, పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను పూర్తిగా బహిష్కరించాలని పిలుపునిచ్చిన ప్రముఖులలో ఒకరు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగాలీ (%ాశీబతీఖఱ +ఖఅస్త్రబత్రీఎ%) ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, క్రీడలు కొనసాగాలని పేర్కొన్నారు. అయితే, ఎనిమిది దేశాల జట్లు పాల్గొనే ఆసియా కప్ ఐసీసీ (%×జజ%) ఈవెంట్ కాదు. అలాగే.. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీనే ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు (%ూజజ%) అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాడు.

2008 ముంబయి ఉగ్రదాడుల వెనక పాకిస్థాన్ హస్తం ఉన్న నేపథ్యంలో.. అప్పటినుంచి భారత్ ఆ దేశంతో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పాల్గొనడం లేదు. కానీ వరల్డ్‌కప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ ఈవెంట్లలో ఇరు దేశాల జట్లు తటస్థ వేదికల మీదే తలపడుతున్నాయి.

# బీసీసీఐ కార్యాలయం నుంచి ఐపీఎల్ జెర్సీల చోరీ

ముంబయి వాంఖడే స్టేడియంలోని బీసీసీఐ కార్యాలయం నుంచి 6.5 లక్షల రూపాయల విలువైన ఐపీఎల్ ( 2025 జెర్సీలు చోరీకి గురయ్యాయి. నిందితుడైన సెక్యూరిటీగార్డు ఫరూఖ్ అస్లాం ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. అతడు దాదాపు 261 జెర్సీలను దొంగిలించినట్లు తెలుస్తోంది. ఒక్కోదాని ఖరీదు సుమారు 2,500 రూపాయలు ఉంటుందని అంచనా.

ఆన్‌లైన్ జూదానికి బానిసైన సెక్యూరిటీగార్డు ఈ చోరీకి పాల్పడ్డాడని పోలీసుల విచారణలో తేలింది. అయితే జెర్సీలు వేరు వేరు జట్లకు చెందినవి అయినప్పటికీ, అవి ఆటగాళ్ల కోసమా.. లేక అభిమానుల కోసమా అనేది కచ్చితంగా తెలియదు. ఆ సెక్యూరిటీ గార్డు తాను దొంగిలించిన జెర్సీలను హరియాణాకు చెందిన ఆన్‌లైన్ డీలర్‌కు విక్రయించాడు. ఈ డీల్ కోసం నిందితుడు, అతణ్ని సోషల్ మీడియా ద్వారా సంప్రదించాడు.

ఈ దొంగతనం జూన్ 13న జరిగినప్పటికీ ఆలస్యంగా వెలుగు చూసింది. స్టోర్‌రూమ్‌లో స్టాక్ మిస్సయినట్లుగా ఆడిట్‌లో తేలడంతో ఈ చోరీ ఉదంతం బయటకు వచ్చింది. బీసీసీఐ అధికారులు సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా, ఆ సెక్యూరిటీ గార్డు జెర్సీలను ఒక పెట్టెలో పెట్టుకొని వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆ జెర్సీలను తాను కొరియర్ ద్వారా ఆన్‌లైన్ డీలర్‌కు పంపినట్లు నిందితుడు తెలిపాడు. అయితే ఎంత మొత్తానికి అమ్మింది ఇంకా తెలియాల్సి ఉంది.

సెక్యూరిటీ గార్డు నుంచి జెర్సీలను కొనుగోలు చేసిన డీలర్‌ను విచారణ కోసం పోలీసులు హరియాణా నుంచి పిలిపించారు. అయితే జెర్సీలు దొంగిలించిన విషయం తనకు తెలియదని డీలర్ పోలీసులకు తెలిపాడు. 'కార్యాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల కారణంగా, స్టాక్ క్లియరెన్స్‌లో భాగంగా జెర్సీలు అమ్మకానికి ఉన్నాయని గార్డు తనకు చెప్పాడు' అని ఆన్‌లైన్ డీలర్ పోలీసుల విచారణలో వాపోయాడు.



చోరీకి గురైన వాటిలో 50 జెర్సీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీలర్ నుంచి నేరుగా తన బ్యాంకు ఖాతాకు డబ్బులు వచ్చాయని నిందితుడు తెలిపాడు. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో ఆ మొత్తాన్నీ పోగొట్టుకున్నానని అతడు తెలిపాడు. దీంతో ఆ సెక్యూరిటీ గార్డు బ్యాంక్ ఖాతాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అయితే.. జెర్సీలు మిస్సయిన విషయమై జులై 17న బీసీసీఐ అధికారులు మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# సమ్మర్ మెకింటోష్

సింగపూర్: అగ్రశ్రేణి స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌ను ఘనంగా ఆరంభించింది. ఆమె రెండు రోజుల్లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. 18 ఏళ్ల ఈ కెనడా అమ్మాయి సోమవారం 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ రేసును 2 నిమిషాల 6.69 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది.



అంతకుముందు ఆమె 400 మీటర్ల ఫ్రీస్టైల్ రేసునూ నెగ్గింది. ఒక ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అయిదు స్వర్ణాలు సాధించిన అమెరికా దిగ్గజం మైకేల్ ఫెల్ప్స్ రికార్డుపై సమ్మర్ గురి పెట్టింది. ఆమె 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ, 800 మీటర్ల ఫ్రీస్టైల్, 200 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్లలోనూ పోటీ పడనుంది.

సాజన్ ప్రకాష్ విఫలం: ప్రపంచ స్విమ్మింగ్‌లో భారత క్రీడాకారుల పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. తొలి రోజు ఆర్యన్, లిఖిత్ నిరాశపరచగా.. రెండో రోజు సాజన్ ప్రకాష్ విఫలమయ్యాడు. 200 మీటర్ల ఫ్రీస్టైల్‌ను 1 నిమిషం 51.57 సెకన్లలో పూర్తి చేసిన ప్రకాష్ 43వ స్థానానికి పరిమితమయ్యాడు.

# బ్యాటింగ్ విభాగం బాగుంది.. బౌలింగ్ దళం మెరుగుపడాలి: అజింక్య రహానే



ల: తెండూల్కర్ – అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన అయిదో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరుకు ముందు అజింక్య రహానే ) టీమ్‌ఇండియా లోపాలను సవరించుకోవాలని కీలకమైన సూచనలు చేశాడు. భారత జట్టు బ్యాటింగ్ విభాగం అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్ దళమే సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానల్‌లో అతడు వ్యాఖ్యానించాడు.

'టీమ్‌ఇండియా బాగా ఆడుతోంది. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగం అద్భుతంగా రాణిస్తోంది. బౌలింగ్ దళంతోనే కాస్త ఇబ్బంది ఎదురవుతోంది. ఒకరిద్దరు బౌలర్లు చక్కగా బౌలింగ్ చేస్తున్నారు. కానీ వారికి ఇతర బౌలర్ల నుంచి సరైన మద్దతు లభించడం లేదు' అని అజింక్య రహానే వాపోయాడు.

ఈ సిరీస్‌లో టీమ్‌ఇండియా బౌలర్లు.. పరుగులు చేయకుండా ఇంగ్లాండ్ బ్యాటర్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు ఒక ఇన్నింగ్స్‌లోనే ఏకంగా 669 పరుగులు చేశారు. ఒకవేళ ఈ మ్యాచ్.. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ రవీంద్ర జడేజా వాషింగ్టన్ సుందర్ (సెంచరీలు చేసి ఆదుకోకపోయి ఉంటే.. టీమ్‌ఇండియా ఓటమిపాలై ఉండేది.

నితీశ్‌కుమార్ రెడ్డి ఆకాశ్ దీప్ గాయాల పాలవడంతో మాంచెస్టర్ టెస్ట్‌లో టీమ్‌ఇండియా బౌలింగ్ రిజర్వ్ బలహీనంగా మారింది. లార్డ్స్ టెస్ట్‌లో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ బంతితో ఆకట్టుకున్నాడు. అలాగే బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో రాణించిన ఆకాశ్‌దీప్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# 'దివ్య'మైన విజయం

బాటుమి (జార్జియా)హేమాహేమీలు తలపడ్డ టోర్నీ అది. ఆమె ఫేవరెట్ కాదు.. ఆ మాటకొస్తే గట్టి పోటీదారుగా కూడా ఎవరూ పరిగణించలేదు. ఆమె కనీసం గ్రాండ్‌మాస్టర్ కాదు. అనేక మందిలో ఒక అమ్మాయి. సీడింగ్స్‌లో చాలా మంది గ్రాండ్‌మాస్టర్ల వెనుక ఎక్కడో 15వ స్థానం. ప్రతిభావంతురాలే అయినా, ఇటీవల ప్రదర్శనతో ఆకట్టుకున్నా.. హంపి, లీ టింగ్‌జీ వంటి స్టార్లుండగా తన గురించి ఎవరు ఆలోచిస్తారు? ఆమె ఇంటర్నేషనల్ మాస్టర్.. అంతే! తనపై ఎలాంటి అంచనాలు లేవు. కానీ భారత యువ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ అద్భుతమే చేసింది. అసాధారణ ప్రదర్శనతో మేటి క్రీడాకారిణులను తోసిరాజంటూ 19 ఏళ్ల ప్రాయంలో ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా నిలిచింది. ఆ ఘనత సాధించిన తొలి భారతీయురాలు దివ్యనే. టైబ్రేక్‌లో ఫలితం తేలిన ఫైనల్లో ఆమె.. అనుభవజ్ఞురాలైన కోనేరు హంపిని ఓడించింది. గ్రాండ్‌మాస్టర్ హోదానూ సాధించుకుంది.



చదరంగ ప్రపంచానికి కొత్త రాణి. భారత యువ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ కెరీర్‌లోనే అతి పెద్ద విజయాన్నందుకుంది. చిన్న వయసులోనే ఫిడే మహిళల ప్రపంచకప్‌ను గెలుచుకుంది. ఫైనల్ చేరే క్రమంలో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న దివ్య.. టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో ఆమె టైబ్రేక్‌లో 1.5.0.5తో గ్రాండ్‌మాస్టర్, తెలుగమ్మాయి కోనేరు హంపిపై విజయం సాధించింది. శని, ఆదివారాల్లో రెండు క్లాసికల్ గేమ్స్ డ్రాగా ముగియడంతో పోరు టైబ్రేక్‌కు దారితీసింది. సోమవారం టైబ్రేక్‌లో దివ్య పైచేయి సాధించింది. తొలి ర్యాపిడ్ టైబ్రేకర్‌ను హంపి, దివ్య డ్రాగా ముగించారు. రెండో టైబ్రేకర్‌లో నెగ్గడం ద్వారా దివ్య విజేతగా నిలిచింది. పట్టుదల ప్రదర్శించిన ఆమెకు బోనస్‌గా గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా లభించింది. హంపి, హారిక, వైశాలి తర్వాత జీఎం అయిన భారత నాలుగో మహిళగా దివ్య ఘనత సాధించింది. 38 ఏళ్ల హంపి 2002లో గ్రాండ్‌మాస్టర్ అయింది. అప్పటికి దివ్య పుట్టలేదు. తొలి టైబ్రేకర్‌లో హంపిపై దివ్య ఒత్తిడి తెచ్చింది. అది డ్రాగా ముగిసినా.. రెండో గేమ్‌లో దివ్య ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఎండ్ గేమ్‌లో హంపి తప్పిదంతో దివ్య విజయాన్నందుకుంది.

ఈ చరిత్రాత్మక ఫైనల్లో ఇద్దరు మేటి భారత క్రీడాకారిణులు తలపడ్డారు. దివ్య ఫిడే మహిళల ప్రపంచకప్ విజేత అయినందుకు గర్వంగా ఉంది. ఈ గొప్ప ఘనత సాధించిన ఆమెకు అభినందనలు. దివ్య విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. కోనేరు హంపి కూడా టోర్నీ ఆసాంతం బాగా ఆడింది. ఇద్దరికీ శుభాకాంక్షలు"

ప్రధాని నరేంద్ర మోదీ

గ్రాండ్‌మాస్టర్ ఇలా..: దివ్య సంప్రదాయానికి భిన్న రీతిలో గ్రాండ్‌మాస్టర్ హోదాను దక్కించుకుంది. సాధారణంగా జీఎం కావాలంటే మూడు గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌లు సంపాదించడంతో పాటు 2500 లేదా అంతకన్నా ఎక్కువ ఫిడే రేటింగ్ కలిగి ఉండాలి. టోర్నీకి ముందు వరకు దివ్యకు ఒక్క గ్రాండ్‌మాస్టర్ నార్మ్ కూడా లేదు. అయితే నిబంధనల ప్రకారం ఫిడే మహిళల ప్రపంచకప్ వంటి అగ్రశ్రేణి టోర్నీల్లో నెగ్గడం ద్వారా కూడా జీఎం కావొచ్చు. ఇప్పుడు దివ్య అలాగే అయింది. భారత్ నుంచి ఆమె 88వ గ్రాండ్‌మాస్టర్. దివ్య, హంపి మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు కూడా అర్హత సాధించారు.

ఈ విజయాన్ని జీర్ణించుకోవడానికి నాకు సమయం పడుతుంది. నాకు గ్రాండ్‌మాస్టర్ హోదా ఇలా రావాలని రాసుంది. ఒక్క జీఎం నార్మ్ లేకుండానే ఈ టోర్నీకి వచ్చా. నాకు ఎప్పుడు ఒక నార్మ్ వస్తుందో అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు నేను గ్రాండ్‌మాస్టర్‌నయ్యా. ఇప్పుడు మాట్లాడడం నాకు కష్టంగా ఉంది. ఈ విజయం కచ్చితంగా నాకు గొప్పగా అనిపిస్తోంది. కానీ సాధించాల్సింది ఇంకెంతో ఉంది. ఇది ఆరంభం మాత్రమేనని ఆశిస్తున్నా.

దివ్య దేశ్‌ముఖ్

దివ్య ప్రపంచ ఛాంపియనా?: దివ్యది గొప్ప విజయమే అయినా ఆమెను ప్రపంచ చెస్ ఛాంపియన్ అనలేం. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన వాళ్లు ప్రపంచ ఛాంపియన్ అవుతారు. చైనాకు చెందిన జు వెంజున్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్. అంతర్జాతీయ చదరంగంలో ఫిడే మహిళల ప్రపంచకప్, ఫిడే మహిళల ప్రపంచ ఛాంపియన్‌షిప్ పూర్తిగా వేరు వేరు.

# టీసీఎస్‌లో సీనియర్ల నియామకాలు నిలిపివేత..

టెక్ దిగ్గజం టీసీఎస్ సీనియర్ల నియామకాలను నిలిపేసినట్లు వార్తలొస్తున్నాయి. దీంతోపాటు వార్షిక వేతనాల పెంపును ఆపినట్లు ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ కథనం వెలువరించింది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సంస్థ సీఈవో కె.కృతివాసన్ ప్రకటించిన సమయంలో ఈ విషయం ప్రచారంలోకి రావడం గమనార్హం.




ప్రస్తుతం ఐటీ రంగంలో డిమాండ్ తగ్గడం.. కృత్రిమ మేధ నుంచి ముప్పు పొంచి ఉండటం వంటి అంశాలు ఉద్యోగాలపై ప్రభావం చూపిస్తున్నాయి. పరిశ్రమలో పెద్ద కంపెనీగా ఉన్న టీసీఎస్ పాటించే వ్యూహాలను సాఫ్ట్‌వేర్ రంగంలోని ఇతర సంస్థలు కూడా అనుసరించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే నియమించుకొన్న సీనియర్లను కూడా జాయిన్ చేసుకోవడంలో జాప్యం చేస్తోంది. ఇక పుణే, హైదరాబాద్, చెన్నై, కోల్‌కత్తాలోని బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూదనే నియమాన్ని అమలుచేస్తోంది. ఇక కంపెనీలోని పరిణామాలపై ఆ సంస్థ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.

గృహ రుణమా.. ప్రభుత్వ బ్యాంకుల్లోనే ప్రయత్నిద్దాం

టీసీఎస్‌చేపట్టిన వాటిల్లో మధ్య, సీనియర్ స్థాయి లేఆఫ్‌లే కంపెనీకి రూ.2,400 నుంచి రూ.3,600 కోట్ల వరకు ఆదా చేయనున్నాయి. కాకపోతే ఈ లేఆఫ్‌లను ఒక్కసారిగా కాకుండా.. మెల్లగా ఓ క్రమపద్ధతిలో అమలుచేస్తామని సీఈవో వెల్లడించారు. టీసీఎస్ కంపెనీ ఉద్యోగుల్లో 2 శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దాదాపు 12 వేలకు పైగా ఉద్యోగాల కోత నిర్ణయంపై కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మొత్తం పరిస్థితిని కేంద్రం నిశితంగా గమనిస్తోందని, టెక్ కంపెనీతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గత ఏడాదికి పైగా వ్యవధిలో కంపెనీ షేరు 30 శాతం కుంగింది. నిఫ్టీ సూచీలోని ఐటీ షేర్లలో ఇదే బలహీనంగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# గృహ రుణమా.. ప్రభుత్వ బ్యాంకుల్లోనే ప్రయత్నిద్దాం



ఒకప్పుడు ప్రభుత్వ బ్యాంకుల నుంచి గృహ రుణం తీసుకోవడం అంటే పెద్ద ప్రహసనం.. నిబంధనల మాట ఎలా ఉన్నా, రుణం మంజూరులో కాలయాపన, అధికారుల నిర్లక్ష్య ధోరణి అడుగడుగునా కనిపించేది. అదే సమయంలో రుణగ్రహీతల అవసరాలను వేగంగా తీర్చేందుకు ప్రైవేటు బ్యాంకులు పోటీ పడేవి. ఫలితంగా రిటెయిల్ రుణ రంగంలో ఇవి ఆధిపత్యం చెలాయించాయి. కానీ, మూడేళ్లుగా ఈ పరిస్థితి మారింది. ప్రభుత్వ బ్యాంకులు గృహరుణ మార్కెట్లో తమ శక్తిని చాటేందుకు ప్రయత్నిస్తున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ తదితరాలు.. ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టేస్తున్నాయి.

ఇదే ప్రధాన కారణం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపోను తగ్గించడంతో, ఆమేరకు గృహరుణ వడ్డీ రేట్లు దిగి వస్తున్నాయి. ఈ విషయంలో ప్రైవేటు బ్యాంకులతో పోలిస్తే.. ప్రభుత్వ బ్యాంకులు వేగంగా స్పందిస్తున్నాయి. ఎస్‌బీఐ గృహరుణ వడ్డీ రేటు 7.50% నుంచి 8.45 శాతంగా ఉంది. అదే ప్రైవేటు బ్యాంకుల్లో ఈ వడ్డీరేటు ఇప్పటికీ 8.45% నుంచి ప్రారంభమవుతోంది. దీంతో చాలామంది కొత్త రుణగ్రహీతలు ప్రభుత్వ బ్యాంకులనే ఆశ్రయిస్తున్నారు. క్రిఫ్ హైమార్క్ నివేదిక ప్రకారం 2022-24 ఆర్థిక సంవత్సరాల మధ్య ప్రభుత్వ బ్యాంకుల రిటెయిల్ రుణాల మార్కెట్ వాటా 36.6% నుంచి 40.4 శాతానికి పెరిగింది. అదే సమయంలో ప్రైవేటు బ్యాంకుల వాటా 42.2% నుంచి 36 శాతానికి తగ్గింది.

గృహరుణాల సంఖ్యలో పీఎస్‌యూల వాటా 38.5% వద్ద స్థిరంగా ఉండగా, ప్రైవేటు బ్యాంకుల వాటా 27.9% నుంచి 22.6 శాతానికి పడిపోయింది. ఈ గణాంకాలు ప్రభుత్వ రంగ బ్యాంకులు గృహరుణంలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి.

ఎస్‌బీఐ ఒక్కటే 2024లో రూ.7.61 లక్షల కోట్ల గృహరుణ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది.

డిజిటలీకరణ తెచ్చిన మార్పు

డిజిటలీకరణ కోసం ఒకప్పటితో పోలిస్తే ప్రభుత్వ బ్యాంకులు ఇప్పుడు సాంకేతికతపై అధికంగా ఖర్చు చేస్తున్నాయి. కొత్త తరం రుణగ్రహీతలను ఆకట్టుకునే విధంగా మొబైల్ యాప్‌లూ తీసుకొస్తున్నాయి. డెలాయిట్ గ్లోబల్ డిజిటల్ బ్యాంకింగ్ మెచ్యూరిటీ సర్వే ప్రకారం, భారత బ్యాంకులు డిజిటలీకరణలో గణనీయ పురోగతి సాధించాయి. 2022లో 43 శాతంగా ఉన్న డిజిటల్ బ్యాంకింగ్ ఇండెక్స్, 2025 నాటికి 50 శాతానికి చేరింది. ఖాతాల ప్రారంభం, రోజువారీ బ్యాంకింగ్ లావాదేవీలు, వినియోగదారుడికి మెరుగైన అనుభవాన్ని ఇవ్వడంలో ప్రపంచ సగటు కంటే 20% ఎక్కువ స్కోరును సాధించాయి.

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు

డిజిటల్ పద్ధతిలోనే గృహరుణం కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రక్రియను సులభతరం చేశాయి. ఆన్‌లైన్ దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాల పరిశీలనతో పాటు దరఖాస్తుదారులు ఎప్పటికప్పుడు తమ రుణ దరఖాస్తు పరిస్థితి తెలుసుకునే వీలు కల్పిస్తున్నాయి. ప్రైవేటు బ్యాంకులూ ఈ పద్ధతులు పాటిస్తున్నా, తక్కువ వడ్డీరేట్ల వల్ల రుణగ్రహీతలు ప్రభుత్వ రంగ బ్యాంకులను ఇష్టపడుతున్నారు.

వడ్డీ రాయితీలు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు, గృహరుణాలకు గిరాకీని పెంచాయి. అందుబాటు ధరలో ఇళ్లు కొనేవాళ్లకు ప్రైవేటు బ్యాంకులతో పోలిస్తే ప్రభుత్వరంగ బ్యాంకులు సులభంగా రుణాలు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీ విషయంలోనూ సాయం చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రుణగ్రహీతలను ఆకర్షిస్తున్నాయి.

మార్చుకోండి అంటూ..

ఇంతకుముందు ప్రైవేటు బ్యాంకులు, గృహరుణ సంస్థల్లో రుణాలు తీసుకున్న వారికి ప్రభుత్వ బ్యాంకుల నుంచీ ఫోన్లు, సందేశాలు వెళ్తున్నాయి. తమ దగ్గర ఖాతాలున్న వారికి ఆయా శాఖల మేనేజర్లు ఫోన్లు చేస్తున్నారు. తక్కువ ధరకే గృహరుణాన్ని అందిస్తామని, వీలైతే ప్రస్తుత రుణాన్ని తమ బ్యాంకుకు మార్చుకోవాలని అభ్యర్థిస్తున్నారు.




# 'స్టార్‌డోర్' హైడ్రోజన్- ఆక్సిజన్ ప్రొపల్షన్ ఇంజన్ పరీక్ష విజయవంతం

హైదరాబాద్: అంతరిక్ష రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థ 'స్టార్‌డోర్', హైడ్రోజన్- ఆక్సిజన్ ప్రొపల్షన్ ఇంజన్‌ను విజయవంతంగా పరీక్షించింది. మనదేశంలో ఇలాంటి ప్రయోగం ఇదే తొలిసారి కావటం ప్రత్యేకత. హైదరాబాద్‌కు చెందిన ఈ అంకుర సంస్థ బెంగుళూరులోని ఐఐఎస్‌సీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్) లో ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. ఈ పరీక్ష విజయవంతం కావటంతో భవిష్యత్తులో రాకెట్ ప్రయోగాల్లో స్థిరమైన, అత్యంత సమర్థమైన ప్రొపల్షన్ సిస్టమ్స్‌ను ఆవిష్కరించే అవకాశం కలుగుతుందని స్టార్‌డోర్ డైరెక్టర్ రామారావు వివరించారు. తిరిగి వాడుకునే అవకాశం ఉన్న రాకెట్లను రూపొందించటానికి హైడ్రోజన్- ఆక్సిజన్ ప్రొపల్షన్ సిస్టమ్ ఉపయోగపడుతుందని ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ ప్రతీకాష్ పాండ తెలిపారు. 'స్టార్‌డోర్' ఇప్పటికే లూకాస్ అనే రాకెట్‌ను (ఓటీవీ- ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్) అభివృద్ధి చేస్తోంది. లో ఎర్త్ ఆర్బిట్, జీయోస్టేషనరీ ఆర్బిట్ ప్రయోగాలకు ఇది ఎంతో అనువుగా ఉంటుందని అంచనా. లూకాస్ రాకెట్‌ను 2027 చివరి నాటికి ప్రయోగించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

# పేటెండ్ గడువు పొడిగింపులు, డేటా ప్రత్యేకత భారత్- యూకే వర్తక ఒప్పందంలో లేవు

దిల్లీ: పేటెండ్ గడువు పొడిగింపులు, డేటా ప్రత్యేకత... భారత్- యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) ప్రకారం తప్పనిసరి కాదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం మనదేశంలో జనరిక్ ఔషధాల పరిశ్రమకు మేలు చేస్తుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక పత్రంలో పేర్కొంది. 'డేటా ప్రత్యేకత' కోసం యూకే ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చింది. అయినప్పటికీ మన ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఈ వర్తక ఒప్పందంపై రెండు దేశాలు ఈ నెల 24న సంతకాలు చేసిన విషయం విదితమే. ఇది పూర్తిస్థాయిలో అమల్లోకి రావటానికి ఒక ఏడాది కాలం అయినా పడుతుందని అంచనా.



భారత పేటెంట్స్ చట్టం, 1970 లోని సెక్షన్ 3(డి) ప్రకారం ఇప్పటికే తెలిసిన మందులపై కొత్త పేటెంట్ల జారీ కుదరదు. ఆ మందులకు సంబంధించి ఇంకేమైనా మార్పులు, పూర్తి కొత్తదనం ఉంటేనే పేటెంట్లు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తారు. అదే విధంగా ప్రజలకు తప్పనిసరి అవసరం ఎదురైన సందర్భాల్లో పేటెంట్లు జారీ చేయరాదని సెక్షన్ 3(బి) స్పష్టం చేస్తోంది. ఈ నిబంధనలను సవరించాలని బహుళ జాతి కంపెనీలు ఎన్నో ఏళ్లుగా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయినా ప్రభుత్వం ఒప్పుకోలేదు. 'డేటా ప్రత్యేకత' సౌకర్యం కల్పిస్తే ఫార్మా కంపెనీలు, పరిశోధనలు చేపట్టిన ఇతర సాంకేతిక రంగాలకు చెందిన కంపెనీలకు అవి క్రోడీకరించిన 'టెక్నికల్ డేటా'పై రక్షణ లభిస్తుంది. ఫార్మా కంపెనీలు కొత్త మందులపై క్లినికల్ పరీక్షలు నిర్వహించి ఆ మందు ఎంతమేరకు పనిచేస్తుంది, సైడ్ ఎఫెక్ట్‌లు ఏవైనా ఉన్నాయి... అనే అంశాలపై సమాచారాన్ని సేకరిస్తాయనేది తెలిసిన విషయమే. ఈ సమాచారాన్ని 'టెక్నికల్ డేటా' గా పరిగణిస్తారు. దీనిపై సంబంధిత కంపెనీకే హక్కులు ఉంటాయి. ఇతర కంపెనీలు దీన్ని చూపించి మందులకు అనుమతులు పొందటం సాధ్యం కాదు. తక్కువ ఖర్చులో మందులు అందించే జనరిక్ కంపెనీల నుంచి పోటీ ఎదురుకాకుండా ఉండటానికి బహుళ జాతి కంపెనీలు 'డేటా ప్రత్యేకత'ను కోరుకుంటున్నాయి. దీన్ని మన దేశం వ్యతిరేకిస్తోంది. గతంలో యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టిఏ) తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సమయంలోనూ ఈ డిమాండ్ వచ్చింది. కానీ మనదేశం అంగీకరించలేదు. ఈఎఫ్‌టిఏలో ఐస్‌ల్యాండ్, లీఛెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

# బంగారు రుణాలపై మోసాలు.. నివారణ చర్యలు

చాలా మంది రుణం అవసరం పడినప్పుడు ముందుగా ఎవరి వద్దనైనా చేబదులు తీసుకోవడం సాధారణ విషయం. అయితే, తీసుకునే రుణ మొత్తం ఎక్కువ అయినప్పుడు, వేగంగా నగదు తీసుకోవడానికి బంగారాన్ని రుణ సంస్థల వద్ద తాకట్టు పెట్టి డబ్బు తీసుకోవడం తప్పితే వేరే మార్గం చాలా మందికి ఉండదు. గతంలో, ప్రజలు ఈ రుణాలకై సంప్రదాయ వడ్డీ వ్యాపారులు లేదా పాన్ బ్రోకర్ల వద్దకు వెళ్లేవారు. ఇప్పుడు అనేక రుణ సంస్థలు సరసమైన వడ్డీ రేట్లకు ఈ రుణాలను ఇవ్వడానికి మొగ్గుచూపుతున్నాయి. ముఖ్యంగా, బంగారు రుణాలు..ప్రజాదరణ పొందిన రుణాలుగా మారాయి. ఇటువంటి రుణాలను అన్ని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు విరివిగానే ఇస్తున్నాయి. అయితే, బంగారు రుణాల డిమాండ్ పెరగడంతో మోసపూరిత కార్యకలాపాలు కూడా పెరిగాయి. ఇంకా, డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫామ్స్ పెరగడంతో ఆన్‌లైన్ మోసాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి. కాబట్టి, మోసాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను ప్రతి రుణ దరఖాస్తుదారుడు తప్పక గుర్తించాలి. ఇంకా, మీ బంగారం భద్రతతో పాటు, మోసపూరిత అధిక చెల్లింపులు లేకుండా ఎలా చూసుకోవాలో తెలుసుకోవడం చాలా అవసరం.

అవాస్తవిక వడ్డీ రేట్లు

రుణ దరఖాస్తుదారులను ఆకర్షించడానికి కొన్ని రుణ సంస్థలు తక్కువ వడ్డీ రేట్లకు బంగారు రుణాన్ని ఆఫర్ చేస్తుంటాయి. రుణ మంజూరు తర్వాత, ఆ రుణ సంస్థలు అకస్మాత్తుగా వడ్డీ రేట్లను పెంచుతుంటాయి. లేదా ముందు తెలపకుండా దాచిన రుసుములను రుణగ్రహీత వద్ద వసూలు చేస్తారు. కొంతమంది మోసపూరిత రుణ సంస్థలు అననుకూల రుణ నిబంధనలను చిన్న సైజు అక్షరాల్లో ముద్రిస్తాయి. రుణగ్రహీతలకు తెలియకుండానే భారీ జరిమానాలు, అధిక రుసుములు లేదా రుణాన్ని తిరిగి చెల్లించడం దాదాపు అసాధ్యమయ్యే షరతులను విధిస్తాయి. దీనివల్ల రుణ గ్రహీతలు మొదట ఊహించిన దానికంటే చాలా ఎక్కువ వడ్డీ చెల్లించి ఆర్థిక ఇబ్బందుల్లో పడతారు.

కొన్ని రుణ సంస్థలు చట్టబద్ధమైన రుణ సంస్థలుగా కనిపించే నకిలీ కంపెనీలను ఏర్పాటు చేస్తారు. వారు కస్టమర్లను మోసం చేయడానికి ప్రొఫెషనల్‌గా కనిపించే వెబ్‌సైట్‌లు, ప్రకటనలను సృష్టిస్తారు. అనేక సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రకటనలు ఇస్తుంటారు. వీరికి ఆర్‌బీఐకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండదు. వీరు రుణ దరఖస్తుదారులను ఆకర్షించడానికి తమ ప్రకటనల్లో అనేక అనుకూలమైన నిబంధనలను వెల్లడిస్తుంటారు.

# కైనెటిక్ డీఎక్స్ విద్యుత్ స్కూటర్

దిల్లీ: కైనెటిక్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (కేఈఎల్) తన విద్యుత్ స్కూటర్ 'కైనెటిక్ డీఎక్స్'లను సోమవారం ఆవిష్కరించింది. డీఎక్స్ ధర రూ.1,11,499 (ఎక్స్-షోరూమ్, పుణె) కాగా, డీఎక్స్‌ం ధర రూ.1,17,499గా ఉంది. ఈ విద్యుత్ స్కూటర్లు గంటకు 90 కిలోమీటర్ల వేగంతో నడుస్తాయి. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 116 కిలోమీటర్లు ప్రయాణించొచ్చు. 'దశల వారీగా ఉత్పత్తి, సేల్స్ నెట్‌వర్క్‌ను పెంచుకుంటాం. వచ్చే 3-4 ఏళ్లలో 1.5 లక్షల స్కూటర్లను విక్రయించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నాం. దీన్ని చేరుకోవడానికి సుమారు 300 డీలర్లు అవసరమవుతారు. అందుకు తగ్గట్లుగా వచ్చే మూడేళ్లలో రూ.177 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నాం. 2026 ఆగస్టు నాటికి 40,000 స్కూటర్లను ఉత్పత్తి చేయాలనుకుంటున్నాం. తర్వాత క్రమంగా ఉత్పత్తిని పెంచుతాం. ప్రస్తుతం 20 మంది డీలర్లను నియమించుకున్నాం. తొలి ఏడాదిలో 160 మంది డీలర్లకు చేరాలనుకుంటున్నామ'ని కైనెటిక్ ఇంజినీరింగ్ వైస్ ఛైర్మన్, ఎండీ అజింక్య ఫిరోడియా వెల్లడించారు.



# 'సిందూర్'ను ఆపాలని ఏ దేశ నేతా అడగలేదు

- ఉగ్రవాదంపై చర్యలు తీసుకోకుండా ఎవరూ అడ్డుపడలేదు
- ప్రపంచం యావత్తూ భారత్‌కు బాసటగా నిలిచింది
- సైనికులకు అండగా నిలవనిది కాంగ్రెస్ ఒక్కటే
- పార్లమెంటులో ప్రధాని మోదీ సుదీర్ఘ సమాధానం
- కీలక సమాచారాన్ని ప్రభుత్వమే పాక్‌కు ఇచ్చింది: రాహుల్
- ప్రభుత్వాన్ని నిలదీసిన ఖర్గే, ఇతర విపక్ష నేతలు
- రోజంతా వాడీవేడిగా చర్చ

12లో

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఉగ్రవాదంపై చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం మనల్ని అడ్డుకోలేదని, ఆపరేషన్ సిందూర్‌ను ఆపాల్సిందిగా ఏ దేశ నేత కూడా అడగలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టంచేశారు. ఉగ్రవాదం నుంచి మనల్ని మనం కాపాడుకునే విషయంలో యావత్ ప్రపంచం నుంచి దేశానికి మద్దతు లభించినా.. కాంగ్రెస్ మాత్రం దేశ సైనికుల శౌర్యపరాక్రమాలకు అండగా నిలబడటంలేదని విమర్శించారు. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌లపై లోక్‌సభలో రెండ్రోజుల్లో 19 గంటలకుపైగా జరిగిన ప్రత్యేక చర్చకు సమాధానంగా మంగళవారం సాయంత్రం ఆయన 102 నిమిషాలు మాట్లాడారు. అంతకుముందు విపక్షాలు ఉభయసభల్లో ప్రభుత్వాన్ని నిలదీశాయి. ముఖ్యంగా భద్రతలో, విదేశాంగ విధానంలో వైఫల్యాలను ప్రస్తావించి ప్రభుత్వ జవాబుదారీతనాన్ని ప్రశ్నించాయి. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు ప్రభుత్వంపై విరుచుకుపడగా.. అధికార పక్షం వైపు నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, మరో మంత్రి నడ్డాలు వారి విమర్శల్ని గట్టిగా తిప్పికొట్టారు. ఉభయసభల్లో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. చివర్లో మోదీ సవివరంగా స్పందించి.. విపక్షాల పాలనలో జరిగిన తప్పిదాలను తనదైన శైలిలో ప్రస్తావించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహాదేవ్ కీలక పాత్ర పోషించాయని స్పష్టంచేశారు. భారత్-పాక్ యుద్ధాన్ని నిలువరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెప్పడంపై విపక్షాల విమర్శలకు సమాధానమిచ్చారు.

**అమెరికా ఉపాధ్యక్షుడు ఫోన్లో మాట్లాడారు**

"మే 9వ తేదీ రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు (జేడీ వాన్స్) నాతో మాట్లాడటానికి 3-4 సార్లు ప్రయత్నించారు. నేను ఆ సమయంలో సైనిక దళాలతో సమావేశంలో ఉన్నాను. ఆ తర్వాత నేను ఆయనకు ఫోన్ చేశాను. పాక్ పెద్ద దాడి చేయబోతోందని వాన్స్ హెచ్చరించారు. పాక్‌గానీ భారత్‌పై దాడికి దిగితే మా దాడి ఇంకా భారీగా ఉంటుందని, ప్రతి తూటాకు మేం ఫిరంగులతో జవాబిస్తామని తేల్చిచెప్పాను. అంతేగానీ యుద్ధాన్ని నిలిపివేయాలని ఏ దేశం నుంచి ఏ నేత మనల్ని అడగలేదు. కాంగ్రెస్ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. వారి పసలేని ప్రకటనలు మన వీర సైనికుల్ని నిరుత్సాహపరిచాయి.

**అణ్వస్త్ర బెదిరింపుల్ని బేఖాతరు చేశాం**

తమవద్ద అణ్వస్త్రాలు ఉన్నాయని పాక్ చేసిన బెదిరింపులకు మనం తలొగ్గలేదు. చేసిన దుస్సాహసానికి భారీ మూల్యం చెల్లించుకోవాలని పాక్‌కు తెలుసు. సిందూర్ నుంచి సింధూ (నదీ జలాల ఒప్పందం నిలిపివేత) వరకు మన కార్యకలాపాలు విస్తరించాయి. భారత్‌పై దాడులు చేసినా ఏమీ కాదులే అని గతంలో ఉగ్రవాదులు అనుకునేవారు. ఇప్పుడు మాత్రం అలా దాడిచేస్తే మనం వాళ్ల అంతుచూస్తామని వారికి తెలుసు. మన దేశంలో తయారైన డ్రోన్లు, క్షిపణులు పాక్ ఆయుధ సామగ్రి పాటవమేంటో ఎండగట్టాయి. పాక్ నుంచి వచ్చిన వెయ్యికి పైగా డ్రోన్లు, క్షిపణులను గాల్లోనే నిర్వీర్యం చేశాం. స్వయంసమృద్ధ భారత్ బలాన్ని ప్రపంచం చూసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను 22 నిమిషాల్లో మట్టుబెట్టి ప్రతీకారం తీర్చుకున్నాం. వాళ్లు కాళ్లబేరానికి వచ్చేలా చేశాం. ఇక ఏమాత్రం భరించలేక.. దాడుల్ని ఆపాలని ఆ దేశ డీజీఎంవో మన డీజీఎంవోను కోరారు.

**వాళ్లు మన దాయాదికి అధికార ప్రతినిధులా?**

అణ్వస్త్రపరంగా బెదిరింపులకు దిగాలని పాక్ చూసినా అక్కడి ఉగ్రవాదుల్ని మనం లక్ష్యంగా చేసుకున్నప్పుడు ఏమీ చేయలేకపోయింది. దురదృష్టంకొద్దీ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం మన దాయాది ప్రచారానికి అధికార ప్రతినిధుల్లా మాట్లాడుతున్నాయి. పాక్‌కు కాంగ్రెస్ క్లీన్‌చిట్ ఇవ్వడం దేశాన్ని నివ్వెరపరిచింది. పహల్గాం దాడి ద్వారా దేశంలో అల్లర్లను రెచ్చగొట్టాలని కుట్ర జరిగింది. దేశం ఏకతాటిపై వచ్చి దాన్ని తిప్పికొట్టింది. ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాన్ని నాశనం చేశాం కాబట్టే ఈ పార్లమెంటు సమావేశాలు విజయోత్సవాలు అని నేను చెబుతున్నా. ఉగ్రవాదులు, వారి గురువులు ఊహించలేనంతగా గుణపాఠాన్ని నేర్పిస్తామని చెప్పడానికే నేను మీ ముందు నిల్చొన్నా. సందర్భానికి తగ్గట్టు స్పందించేందుకు మన సైనిక బలగాలకు పూర్తిస్వేచ్ఛ ఇచ్చాం.

**పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పాలి**

ఒత్తిడితో ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశామని ఆరోపించడానికి ముందు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను ఎందుకు వెనక్కి తీసుకోలేకపోయామో కాంగ్రెస్ చెప్పాలి. మొదట పీవోకేను ఎవరు అలా చేశారో తెలపాలి. జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకుని కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన తప్పుల నొప్పుల్ని మన దేశం ఇప్పటికీ భరించాల్సి వస్తోంది. పాక్ భూమి, ఆ దేశ సైనికులు మనచేతిలో ఉన్నప్పుడు దొరికిన అవకాశాలను కాంగ్రెస్ చేజార్చుకుంది. ఆ పార్టీ ఇప్పుడు పాక్ చేతిలో రిమోట్‌లా మారింది. అందుకే ఆపరేషన్ సిందూర్ ఓ నాటకమని, ఆపరేషన్ మహాదేవ్‌ను ఈ సమయంలో చేపట్టడం ఏమిటని ప్రశ్నిస్తోంది. సింధు నదీజలాల ఒప్పందంలో మనదేశ ప్రయోజనాలకు నెహ్రూ హాని కలిగించారు. ఆయన చేసిన అతిపెద్ద తప్పిదం అది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలూ ఆ తప్పును సరిచేయలేదు. మేం మాత్రం నీరు, నెత్తురు కలిసి ప్రయాణించలేవని తెగేసి చెప్పాం. భారత్ యుద్ధ దేశం కాదు.. బుద్ధ దేశం. నేనెప్పుడూ భారత ప్రజల పక్షాన నిలబడతాను" అని మోదీ వివరించారు.

## మూసీ నది గర్భంలో ఆక్రమణల తొలగింపు

మొదటి పేజీ తరువాయి

నదీ గర్భంలోకి ఆక్రమణలకు పాల్పడి వ్యాపారాలు చేయడమే కాకుండా.. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు పరిసర ప్రాంతాల ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

**20 మీటర్ల మేర మట్టితో నింపి..**

ఒకటి రెండు రోజుల్లో జరిగిన ఆక్రమణలు కావివి. మూసీ నదికి నిజాం కాలంలో రాతితో కట్టిన రిటైనింగ్ వాల్ స్పష్టంగా ఉంది. నదిలోంచి పైన రోడ్డుకు సమాంతరం చేసేందుకు వేలాది లారీలతో మట్టిని, నిర్మాణ వ్యర్థాలను పోశారు. ఇలా దశాబ్దాలుగా మూసీ నదిలో మట్టిని పోసి 20 మీటర్లకు పైగా నింపారు. అఫ్జల్‌గంజ్ రహదారికి సమాంతరంగా నదిని మార్చేశారు. వందల, వేలాది బస్సులు, లారీల పార్కింగ్‌కోసం వినియోగిస్తుంటే వాటిని ఖాళీ చేయించింది హైడ్రా. షెడ్డులు వేసుకుని వ్యాపారం చేస్తుంటే వాటిని తొలగించి.. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఇక్కడ ఫొటోలు చూస్తే.. వాహనాల పార్కింగ్‌తో మూసీ ఎలా నిండి ఉంది.. తర్వాత ఎలా ఖాళీ అయ్యిందనేది స్పష్టమౌతుంది. మూసీ పరీవాహకం కబ్జాలను తొలగించిన హైడ్రాకు స్థానికులు అభినందనలు తెలిపారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.







**మూసీ సుందరీకరణతో సంబంధం లేదు..**

మూసీ సుందరీకరణ పనులతో హైడ్రాకు సంబంధం లేదు. నదిలో ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించడం వరకే హైడ్రా పరమితమైంది. మూసీని మట్టితో నింపి వ్యాపారానికి అడ్డాగా మార్చుకోవడంపైనే హైడ్రా చర్యలు తీసుకుంది. మూసీ సుందరీకరణ.. అభివృద్ధిలో హైడ్రా భాగస్వామ్యం అవ్వడంలేదని స్పష్టం చేసింది. ఓఆర్ ఆర్ పరిధిలో నాలాలు, చెరువులు, పార్కులు, రహదారుల కబ్జాలను తొలగించిన మాదిరే మూసీ నదిలో ఆక్రమణలను తొలగించింది హైడ్రా.

# కాంగ్రెస్ హయాంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగుజలాలు

మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నానని ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నల్గొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యాపేటలో 2.30 లక్షల ఎకరాలకు, ఖమ్మంలో 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందన్నారు. ప్రస్తుతం సాగర్ విద్యుదుత్పత్తి కేంద్రంలోని 7 యూనిట్ల ద్వారా 700 మెగావాట్లు, ఎడమ కాల్వ నీటిని వినియోగించి 2 యూనిట్ల ద్వారా 60 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మూడు పంట కాలాలు కలిపి మొత్తం 281 లక్షల టన్నుల ధాన్యం పండిందని, ఇందులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పాత్ర ముఖ్యమన్నారు. భారాస హయాంలో 89 లక్షల రేషన్ కార్డులు, 2.81 కోట్ల మంది లబ్ధిదారులుండగా.. ప్రస్తుతం 96.95 లక్షల కార్డులు, 3.78 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు ఉన్నారని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 7,95,685 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తెరిచి ఆయకట్టు రైతాంగానికి నీరందించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మంత్రులు, అధికారులు సాగర్ ఎడమ కాలువను సందర్శించి... కృష్ణా జలాలకు పుష్పాభిషేకం చేశారు. 1,000 క్యూసెక్కులను పాలేరు జలాశయానికి లాంఛనప్రాయంగా విడుదల చేశారు. పెద్దవూర, హుజూర్‌నగర్, కట్టంగూర్ మండలాల్లో రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి (నాగార్జునసాగర్), బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులు ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదలగా... ఆ తరువాత అధికారులు 14 గేట్ల ద్వారా 10,932 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం వరకు 26 గేట్ల ద్వారా 2,04,048 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

**కృష్ణమ్మకు సారె సమర్పిస్తున్న మంత్రి ఉత్తమ్, లక్ష్మణ్**

**కార్యక్రమానికి హాజరుకాని కోమటిరెడ్డి**

సాగర్ నీటి విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా హాజరు కావాల్సి ఉన్నా రాలేదు. ఉదయం 9 గంటలకే ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. మరో మంత్రి ఉత్తమ్ రాక ఆలస్యం కావడంతో కోమటిరెడ్డి హైదరాబాద్‌లోని తన ఇంటికి వెళ్లిపోయినట్లు తెలిసింది.


**శ్రీశైలం ప్రాజెక్టు ఎనిమిది గేట్ల ఎత్తివేత**

అచ్చంపేట న్యూటౌన్, న్యూస్‌టుడే: ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఈ మేరకు ప్రాజెక్టు ఎనిమిది గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు. జలాశయం సామర్థ్యం మంగళవారం సాయంత్రానికి 882.80 అడుగులు, 203.4290 టీఎంసీలుగా నమోదైంది. జూరాల విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 27,228 క్యూసెక్కులు, గేట్ల ద్వారా 1,18,296 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,22,326 క్యూసెక్కుల నీరు కృష్ణానదిలోకి చేరుతోంది. శ్రీశైలం ఎడమ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి ఉత్పత్తి కేంద్రం నుంచి 30,397 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

# వైష్ణోయ్, ప్రెస్టీజ్ గ్రూపుల అక్రమాలను అరికట్టే నాధుడే లేడా..!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ జూలై 29 (భారతశక్తి):మామిడిపల్లి గ్రామంలోని ప్రెస్టేజ్ గ్రూప్, వైష్ణోయ్ , సంస్థలకు చెందిన వెంచర్ యజమానులను డబ్బులు అడగలేదని మామిడిపల్లి మాజీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలకు సవాల్ గా మంగళవారం మామిడిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో హను మంతుడి విగ్రహంపై బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ కార్పొరేటర్ అయిన యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్ ఇద్దరు ప్రెస్టేజ్ వెంచర్ యజమానులతో కుమ్మక్కైయ్యారని అన్నారు. వారు మర్రివానికుంట, నల్ల వాగు భూమి కబ్జా చేశారని ఫిర్యాదు చేసిన తన పైనే కావాలని వారు డబ్బుల కోసమే బ్లాక్ మెయిల్ డ్రామా ఆడుతున్నాడని మాట్లాడడంపై ఆరోపణ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు నెలల నుండి మామిడిపల్లి, వైష్ణోయి ప్రెస్టేజ్ గ్రూప్ కబ్జా అక్రమాలకు పాల్పడుతున్నారని ఎమ్మార్వోకు, ఆర్డీవోకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ప్రాణహాని ఉందని సిపికి ఫిర్యాదు చేస్తే తప్పా అని అన్నారు.భూ కబ్జా జరుగుతుందని నేను ఆరోపిస్తే నాపై లేనిపోని ఆరోపణలు చేస్తారా అని ప్రశ్నించారు. మాజీ కార్పొరేటర్లు ఇద్దరు తనపై వేసిన ఆరోపణలు నిరూపించకపోతే తిరిగి వారు హనుమాన్ దేవాల యంలో హనుమంతుడి పైన ప్రమాణం చేయాలని నిలదీశారు .108,109 సర్వే నెంబర్లలో నవాబులకు చెందిన భూమి ఉందని తెలిపారు. ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉందో వాటిని బయటికి తీసి గ్రామస్తులకు దక్కే విధంగా చూస్తామన్నారు. పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు ప్రెస్టేజ్ వెంచర్ లో మర్రిమోనీ కుంట ఉందని ప్రస్తుతం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పినట్లు గుర్తు చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు ప్రజలకు సేవ చేయడమే కానీ అక్రమంగా వసూళ్లు చేయలేదని తెలిపారు. అలా నిరూపించే శక్తి ఉందా అని, నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని ప్రశ్నించారు. నిరూపించకపోతే మాజీ కార్పొరేటర్లు రాజకీయాలు వదులుకుంటారా అని ఆరోపించారు. నా సతీమణిపై ఆరోపణ చేసినందుకు వారి పైన పరువు నష్టం దావా కేసు వేస్తానని హెచ్చరించారు. మామిడిపల్లి చెందిన మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, శివకుమార్ చేసిన బాగోతాన్ని బయటకి తీస్తానని అన్నారు. బిజెపి కార్యకర్తలు నీతి నిజాయితీకి ఆదర్శంగా ఉంటారన్నారు.





# ఆదర్శ హైదరాబాద్ లక్ష్యంగా పనిచేయాలి

12లో



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రానున్న పాతికేళ్ల అవసరాలకు తగ్గట్టుగా హైదరాబాద్ నగరాన్ని అందంగా... ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం పచ్చదనం, తాగునీరు, మురుగునీరు, ప్రజా రవాణా వంటి ప్రతి అంశంలోనూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

ముఖ్యంగా నగరంలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను బాహ్య వలయ రహదారి (ఓఆర్‌ఆర్) వెలుపలకు తరలించాలని ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ మంగళవారం ఇక్కడ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సమీక్ష నిర్వహించారు. నాలుగు గంటలకు పైగా జరిగిన సుదీర్ఘ సమావేశంలో నగరాభివృద్ధికి సంబంధించి ప్రతి అంశాన్నీ చర్చించారు. "దిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాలలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూడాలి. ఇందుకు అవసరమైన అన్ని సంస్కరణలూ చేపట్టండి. దీనికి తగ్గట్టుగానే ప్రణాళిక రూపొందించాలి. అవసరమైతే దిల్లీ, ముంబయి, చెన్నై నగరాల్లో పర్యటించండి. అక్కడున్న పరిస్థితులను అధ్యయనం చేయండి. నగరంలో భూగర్భ డ్రెయినేజీ, భూగర్భ విద్యుత్తు కేబుల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయండి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని గట్టిగా అమలు చేయాలి. నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ డంప్ చేయడానికి వీల్లేదు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించండి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy